ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

WEDNUSDAY 08TH JULY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 112 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 08 జూలై 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :112 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ

పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ విమర్శలు

హైదరాబాద్,జూలై7 కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్‌కు ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు లెటర్ రాస్తే.. అప్పుడే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ పెడదామని, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఎంత సమయం మాట్లాడాలనుకుంటే అంత సమయం ఇస్తామని స్పష్టం చేశారు. ఒకవేళ కేసీఆర్ వాదనలో బలముందని రుజువైతే.. రాబోయే మూడేళ్ల పాటు కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ల బాధ్యతను, మేజర్ కాంట్రాక్ట్‌ను కేసీఆర్‌కే అప్పగిస్తామని.. ఆయన ఇష్టం వచ్చిన వాళ్లకు ఆ కాంట్రాక్ట్ ఇచ్చుకోవచ్చంటూ సంచలన సవాల్ చేశారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

- రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ దిశగా అడుగులు
- పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్
- సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు చేరేందుకు ఉపయుక్తం
- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆన్‌లైన్‌లోనే జీతాలు
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్,జూలై7 పరిపాలనలో మరింత పారదర్శకతకు డిజిటల్ గవర్నెన్స్ దిశగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన చట్టాలను రూపొందించాలని ఆదేశించారు. మంగళవారం ఎంసీఆర్ హెఆర్డీలోని బోధి పెవిలియన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేస్తూ 'డిజిటల్ గవర్నెన్స్' దిశగా చట్టాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో



## ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరంలకు మహర్దశ

- రూ.338 కోట్లతో నాలుగు లేన్ల ఆధునిక రహదారులు
- నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రంగారెడ్డి,జూలై7 రూ.338 కోట్ల వ్యయంతో ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరం నియోజకవర్గాల్లో హైబ్రిడ్ అన్యుటీ మోడల్ విధానంలో చేపట్టనున్న ఆధునిక నాలుగు లేన్ల రహదారుల నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తనపై ఉంచిన విశ్వాసం వల్లే రాష్ట్రంలో కీలకమైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా సేవ చేసే అవకాశం లభించిందన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత

## తాడిచర్లతో మరో 40 ఏళ్లపాటు ఢోకా లేదు

కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన డిప్యూటి సిఎం భట్టి



హైదరాబాద్,జూలై7 సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌ను కేంద్రం కేటాయించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం కృషి ఫలించిందని అన్నారు. మరో 40 ఏళ్ల పాటు మైనింగ్‌కు అవకాశం ఉందని పేర్కొన్నారు. 340 మిలియన్ టన్నుల బొగ్గు వెలికితీతకు అవకాశం కలిగిందని చెప్పారు. తాడిచర్ల-2లో 434.14 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు. ఏడాదికి 10 మిలియన్

## గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

- 2008 వరుస బాంబు పేలుళ్ల కేసులో 38మందికి ఉరి
- మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధింపు
- ప్రత్యేక కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

అహ్మదాబాద్,జూలై7 దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రత్యేక కోర్టు 2022లో విధించిన శిక్షలను సమర్థిస్తూ 38 మంది దోషులకు ఉరిశిక్షను, మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్షను హైకోర్టు మంగళవారం ఖరారు చేసింది. ఈ కేసులో దాఖలైన అప్పీళ్లపై సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది 2008, జులై 26న అహ్మదాబాద్‌లో కేవలం 70 నిమిషాల వ్యవధిలో 21 చోట్ల బాంబు



## గురుకులాల్లో పరిశుభ్రతకు పెద్దపీట

- మెనూ ప్రకారం ఆహార సరఫరా
- అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం

హైదరాబాద్,జూలై7 గురుకులాలు, హాస్టళ్లలో క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ఉన్నతాధికారులకు రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం ఆయా శాఖల ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమంపై డీబీసీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలని

➢ మిగతా 2వ పేజిలో..



## రామాయణ కాలం నుంచి భారత్-ఇండోనేషియా బంధం

- పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని మోడీ
- మోడీ పథకాలు కాపీకొట్టామన్న అధ్యక్షుడు
- మిత్రలు మధ్య కాపీరైట్ ఉండదంటూ మోడీ చమత్కారం

న్యూఢిల్లీ,జూలై7 రామాయణ కాలం నుంచి భారత్-ఇండోనేసియాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి ఇరుదేశాలు

➢ మిగతా 2వ పేజిలో..

## 7 నుండి 8 ఎకరాల వరకు రైతుభరోసా నిధుల జమ

- 7 రోజుల్లోనే రైతుభరోసా కింద 7750.45 కోట్లు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్,జూలై7 రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా పథకం కింద 7 వ విడతలో 7 నుండి 8 ఎకరాలకు వరకు సాగుభూమి కలిగిన రైతుల ఖాతాల్లో రూ. 259.73 కోట్లను నేరుగా జమ చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ విడతలో 58,831 మంది రైతులు, 4.32 లక్షల ఎకరాల సాగుభూమికి సంబంధించిన రైతుభరోసా సాయాన్ని పొందారని మంత్రి తెలిపారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రైతులకు

➢ మిగతా 2వ పేజిలో..



## కేరళంలో భారీ వర్షాలు

- వర్షాలకు వయనాడ్ అతలాకుతలం
- కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి
- మట్టి దిబ్బల కింద పలువురిని కాపాడిన సిబ్బంది
- సహాయక చర్యలకు అడ్డంకిగా మారిన వాతావరణం
- వర్షాలపై సిఎం అత్యవసర భేటీ..వయనాడ్‌కు ఇద్దరు మంత్రులు

➢ 2వ పేజిలో..

## సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు

- సింగరేణికి రూ.75 వేల కోట్ల ఆదాయం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,జూలై7 తాడిచర్ల-2 బొగ్గు గనుల్ని సింగరేణికి ఇవ్వడానికి ప్రధాని మోదీ అంగీకరించినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆ బొగ్గు

➢ మిగతా 2వ పేజిలో..

## ధరణి పోర్టల్‌తో భూ అక్రమాలు

- సమగ్ర దర్యాప్తు దిశగా ప్రభుత్వం చర్యలు
- సిట్ వేసే యోచనలో ప్రభుత్వం




హైదరాబాద్,జూలై7 ధరణి పోర్టల్‌లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. భూ రికార్డులు, రిజిస్ట్రేషన్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం విజిలెన్స్ విభాగం ద్వారా లేదా ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి విచారణ జరిపించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే వెలుగులోకి వస్తున్న అక్రమాలపై ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. భూమి యజమాని వేలిముద్ర, ఓటీపీ ధ్రువీకరణ లేకుండానే రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది. భద్రతా వ్యవస్థలను బైపాస్ చేస్తూ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లను వినియోగించి లావాదేవీలు నిర్వహించినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడిస్తోంది. అంతేకాకుండా విదేశాల్లో ఉన్న భూ యజమానులకు తెలియకుండానే వారి పేర్లలో మార్పులు చేసిన ఘటనలు కూడా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణకు ఆదేశించనున్నట్లు తెలుస్తోంది. దరణి పోరల్‌లో

➢ మిగతా 2వ పేజిలో..

## ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

పాటు సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు ఈ విధానం ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 4800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా.. ఇందులో 4300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లింపులు చేసినా, ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్ తో సమస్యకు చెక్ పెట్టాలని సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటి నుంచి 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. ఇందుకు వివిధ విభాగాల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ 100 రోజుల్లో ఈ అంశాన్ని కొలిక్కి తీసుకు రావాలని ఆదేశించారు. హెల్త్ కార్డులు, ఇతర బెనిఫిట్స్ అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిలైజ్ చేయాలన్నారు. నిరంతరం మానీటరింగ్ చేసేందుకు ఆర్థిక శాఖ విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి, హెచ్ఆర్డి వైస్ చైర్మన్ శాంతి కుమారి, వేతన సవరణ కమిషనర్ ఎన్. శివ శంకర్,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళికా విభాగం కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు

గనులకు సంబంధించి ఈ రోజే తాను సంతకం చేసినట్లు చెప్పారు. తాడిచర్ల-2లో 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశముందన్నారు. మరో 40-50 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి చేయొచ్చన్నారు. 'ఇతర రాష్ట్రాల్లో సింగరేణి సంస్థ బొగ్గు వేలంలో పాల్గొనేలా చేస్తున్నాం. నైని కోల్ బ్లాక్‌లో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇవి దాదాపు 30-35 ఏళ్లు సరిపోతాయి. నైని కోల్ బ్లాక్‌లో ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం సింగరేణికి అవకాశం కల్పించాం. బొగ్గు ఉత్పత్తితో సింగరేణికి రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉంది. తాడిచర్ల -2 బొగ్గుగనులను సింగరేణికి ఇవ్వాలని గతంలో చాలా మంది సీఎంలు లేఖలు రాసినా ప్రయోజనం లేకపోయింది. తన వంతుగా సింగరేణికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నా' అని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశాభివృద్ధి విషయంలో సహకార సమాఖ్య విధానంతో అన్ని రాష్ట్రాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. 39 వర్కింగ్ మైన్స్‌లో 21 అండర్ గ్రౌండ్ మైన్స్, 18 ఓపెన్ కాస్ట్ మైన్స్ ఉన్నాయని.. సుమారు 6 నుంచి 8 జిల్లాల్లో సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్నాయని అన్నారు. లక్షలాది ప్రజల గుండెచప్పుడు సింగరేణి అని వెల్లడించారు. సింగరేణికి సంబంధించిన మేజర్ మైనింగ్ ప్రాజెక్టుల ఎన్విరాన్మెంటల్, ఫారెస్ట్ క్లియరెన్స్‌లను వేగవంతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలోనూ సింగరేణి కార్మికులు భాగస్వాము లయ్యారని తెలిపారు. కార్మికుల ధైర్యాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. ఒడిశాలో నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి వచ్చేలా కృషి చేసినట్లు తెలిపారు. సింగరేణి పురోగతికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణతో పాటుగా ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు గనుల వేలంలో పాల్గొనేలా సింగరేణి ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో సుమారు 340 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వు ఉన్నాయన్నారు. 30 నుంచి 35 సంవత్సరాలకు సరిపోయే బొగ్గు ఉందని తెలిపారు. ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం సింగరేణికి లభించిందని.. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు కేటాయించామని కిషన్ రెడ్డి తెలిపారు. తాడిచర్ల-2 బొగ్గు గనులపై తుది నిర్ణయం తీసుకున్నామన్నారు. దాదాపు 182 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వు ఉన్న ఈ బ్లాక్ ద్వారా.. ఏటా 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందన్నారు. దాదాపు 40 నుంచి 50 ఏళ్ల పాటు ఈ గని నుంచి బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని చెప్పుకొచ్చారు. దీని ద్వారా మొత్తంగా రూ.64,000 కోట్లకు పైగా రెవెన్యూ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నేరుగా సింగరేణికి ఈ గని ఇవ్వడం ద్వారా ఆక్షన్ ప్రీమియం చెల్లింపు లేని కారణంగా ఆ సంస్థకు కనీసం రూ.2,550 కోట్లు మిగులుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి రాయల్టీ సహా వివిధ మార్గాల్లో దాదాపు రూ.16 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## తాడిచర్లతో మరో 40 ఏళ్లపాటు ఢోకా లేదు

టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశిరచుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. బ్లాక్‌లో జీ-9 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు లభ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ బొగ్గు బ్లాక్ ద్వారా 3 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. దీని ద్వారా భూపాలపల్లి ప్రాంత అభివృద్ధికి భారీ ఊతం లభించినట్లు అయిందని అన్నారు. దీంతో రైలు, రోడ్డు మౌలిక వసతుల అభివృద్ధికి దోహదం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యుత్, పారిశ్రామిక రంగాలకు దీర్ఘకాలిక బొగ్గు భద్రత ఉంటుందని చెప్పారు. సింగరేణి 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి ఇది బలంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర బొగ్గు బ్లాకులు కూడా సింగరేణికే ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.

## గురుకులాల్లో పరిశుభ్రతకు పెద్దపీట

సూచించారు. బీసీ స్టడీ సర్కిల్స్ బలోపేతానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇతర రాష్ట్రాల స్టడీ సర్కిల్స్ విధానాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. జూలై 16 నుంచి కులవృత్తుల మేళా.. అన్ని కులాలకు సమాన అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్‌తో బీసీలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్‌పై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను కోరారు. ఐటీ, ఐఐఎం విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీపై ఈ సందర్భంగా అధికారుల నుంచి మంత్రి నివేదిక కోరారు. గురుకులాలు, హాస్టళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు. కుట్టు మిషన్ పథకం అమలుకు సమగ్ర మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. కాటమయ్య రక్షణ కవచాల కిట్ల పంపిణీ వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## కేరళంలో భారీ వర్షాలు

తిరువనంతపురం,జూలై7: కేరళంలో కురుస్తున్న భారీ వర్షాలు మరోసారి వయనాడ్ జిల్లాలో ప్రమాదానికి దారితీశాయి. మంగళవారం మెప్పాడి సమీపంలోని కల్లాడి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న సొరంగ మార్గం వద్ద భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో పలువురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. భారీ వర్షాలకు వయనాడ్ జిల్లా మెప్పాడి సమీపంలోని కల్లాడి వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. మంగళవారంమధ్యాహ్నం జరిగిన ఈ ఘటనలో ముగ్గురు కార్మికులు మృతిచెందగా, మట్టి కింద కూరుకుపోయిన ఆరుగురిని స్థానికులు రక్షించారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన మరికొంతమంది కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మలప్పురం, వయనాడ్ జిల్లాలను కలిపే సొరంగ మార్గం నిర్మాణ పనులు జరుగుతున్న మీనాక్షి వంతెన సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి వయనాడ్ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భారీగా మట్టి, బండరాళ్లు ఒక్కసారిగా కొండపై నుంచి కూలిపడి నిర్మాణ ప్రాంతాన్ని పూర్తిగా కప్పివేశాయి. ప్రమాదం సంభవించగానే అక్కడ ఉన్న కార్మికులు ప్రాణభయంతో పరుగులు తీశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఘటనలో కనీసం ఐదుగురు గాయపడగా, మరికొందరు మట్టిలో చిక్కుకుని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు నిర్వహణ బృందాలు, స్థానిక అధికారులు కలిసి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు ఈ ప్రమాదంపై కేరళం ముఖ్యమంత్రి వి.డి.సతీషన్ వెంటనే జిల్లా మంత్రులతో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. సహాయక, పునరావాస చర్యలను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ఆదేశించారు. వయనాడ్‌కు వెళ్లి సహాయక, పునరావాస చర్యలను పర్యవేక్షించాలని మంత్రులు అనిల్ కుమార్, సిద్ధిక్‌కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఉన్నతాధికారులు అగ్నిమాపక, పోలీసు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్‌డీఆర్‌ఎఫ్) బృందాలను రంగంలోకి దింపి సహాయక చర్యలు చేపట్టారు. యనాడ్‌లో సోమవారం నుంచి భారీ వర్షాలు పడుతుండగా సొరంగం పనులను అదే రోజు నుంచి ప్రాజెక్టు అధికారులు నిలిపివేశారు. ఆ ప్రాంతంలో 24 గంటల వ్యవధిలోనే సుమారు 265 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడ్డాయి. సొరంగ మార్గం ప్రాజెక్టు కోసం పని చేసే కార్మికులు నివసించే వసతి గృహంపై కొండచరియలు పడ్డాయి. అలాగే, కొన్ని నివాస గృహాలు, హోమ్‌స్టేలపైనా భారీగా మట్టి, రాళ్లు వచ్చిపడ్డాయి. దీంతో ముగ్గురు కార్మికులు మృతిచెందారు. మరోవైపు శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు, స్థానికులు ఉండొచ్చని సహాయక చర్యలు చేపట్టిన అధికారులు భావిస్తున్నారు. అనేక వాహనాలు, ఇళ్లు దెబ్బతినగా.. నష్టాన్ని అధికారులు ఇంకా అంచనా వేయలేదు.

శిథిలాల కింద మరో 30 మంది వరకు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. కొండచరియల కింద చిక్కుకున్న కొంతమంది కార్మికులను సహాయక సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా

వీటికి ఆటంకం కలుగుతున్నట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన ప్రాంతానికి సమీపంలో దాదాపు 100 మంది నివసిస్తున్నారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కొండచరియల కారణంగా మలప్పురం -

వయనాడ్ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మరోవైపు, మీనాక్షి వంతెన వద్ద నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. వయనాడ్‌లో 2024లోనూ కొండచరియలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. నాడు ముండక్కై, చూర్‌మాలా ప్రాంతాల్లో బండరాళ్లు విరిగిపడి 298 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కాగా, ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. భారీ వర్షాల కారణంగా రెస్క్యూ పనులకు ఆటంకం ఏర్పడుతోంది. భారత వాతావరణ శాఖ కేరళంలోని పలు జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసింది. కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని అధికారులు సూచించారు.

## 7 నుండి 8 ఎకరాల వరకు రైతుభరోసా నిధుల జమ

ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విడతల వారీగా రైతుభరోసా నిధులను విడుదల చేస్తున్నామని, ఇప్పటికే 6 దశలలో 7 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు నిధులు విడుదల చేయగా, ఈ రోజు 7 నుండి 8 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులందరికీ రైతుభరోసా సాయం అందించమన్నారు. ప్పటివరకు రైతుభరోసా పథకం కింద మొత్తం 68.96 లక్షల మంది రైతులకు, 129.17 లక్షల ఎకరాల సాగుభూమికి సంబంధించి రూ.7750.45 కోట్ల సహాయాన్ని ప్రభుత్వం విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి రైతుకు రైతుభరోసా అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు

## గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

దాడులతో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 56 మంది మరణించగా, 246 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఆ తర్వాత సూరత్‌లో పేలని బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం 78 మందిపై విచారణ జరగగా, 2022లో ప్రత్యేక కోర్టు 49 మందిని దోషులుగా తేల్చి, 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఉరిశిక్ష అమలుకు హైకోర్టు ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం శిక్షల నిర్ధారణ కోసం హైకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అల్పేష్ కొగ్జే, జస్టిస్ సమీర్ దవేలతో కూడిన గుజరాత్ హైకోర్టు ధర్మాసనం గత రెండున్నరేళ్లుగా దాదాపు 248 సార్లు అప్పీళ్లపై విచారణ జరిపి మంగళవారం తుది తీర్పు వెల్లడించింది. . 38 మందికి మరణశిక్ష, 11 మందికి జీవితఖైదు విధిస్తూ 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సమర్థించింది. కిందికోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. ఈ పేలుళ్లలో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయపడినవారికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. మార్చి 31, 2027లోగా పరిహార చెల్లింపులు పూర్తి చేయాలని పేర్కొంది. నిషేధిత ఇండియన్ ముజాహిదీన్ , సిమి ఉగ్రవాద సంస్థల కుట్రను ప్రాసిక్యూషన్ నిరూపించగలిగింది. దేశద్రోహం, హత్య నేరాలతో పాటు కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం 'ఉపా' కింద దోషులుగా న్యాయస్థానం తేల్చింది. కాగా, దేశ చరిత్రలోనే ఒకే కేసులో ఇంతపెద్ద సంఖ్యలో 38 మందికి ఉరిశిక్షలు ఖరారు కావడం ఇదే ప్రథమం.2008 జులై 26న అహ్మదాబాద్‌లో 21 చోట్ల జరిగిన వరుస పేలుళ్లలో 56 మంది ప్రాణాలు కోల్పోయారు. 246 మంది గాయపడ్డారు. నగరవ్యాప్తంగా ఆసుపత్రులు సహా పలుచోట్ల పేలుళ్లు జరగ్గా రెండ్రోజుల తర్వాత సూరత్ లోనూ బాంబులు గుర్తించారు. ఇక పేలుళ్ల శబ్దాలకు సమీపంలో ఉన్నవారు కొంతకాలం వినికిడి శక్తి కోల్పోయారు. దర్యాప్తులో భాగంగా అహ్మదాబాద్ నగర నేరవిభాగం 100 మందిని నిందితులుగా పేర్కొంది. 78 మందిపై విచారణ చేపట్టింది. 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో 49 మందిని దోషులుగా నిర్ధరించింది. 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. అప్రూవర్‌గా మారిన ఒక నిందితుడికి క్షమాభిక్ష ప్రసాదించింది. తొలుత ఇచ్చిన వాంగ్మూలాలు ఉపసంహరించుకున్న మరో నలుగురు అప్రూవర్ల కు శిక్ష విధించింది. 2002లో జరిగిన గోధ్రా అనంతర అల్లర్లకు ప్రతీకారంగానే ఈ దాడులు జరిపినట్లు నాడు వార్తలు వచ్చాయి. తర్వాత ఇండియన్ ముజాహిదీన్ బాధ్యత ప్రకటించుకుంది. ఈ కేసు విచారణ సమయంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 24 మంది నిందితులు టన్నెల్ తవ్వి జైలు నుంచి తప్పించుకునేందుకు యత్నించారు. అయితే ఆ కుట్రను పోలీసులు భగ్నం చేశారు.

## ధరణి పోర్టల్‌తో భూ అక్రమాలు

జరిగిన సుమారు రూ.8 లక్షల లావాదేవీలకు సంబంధించిన ఆడిట్ ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ పరిశీలనలో దాదాపు 22 వేల రిజిస్ట్రేషన్లలో తేడాలు ఉన్నట్లు సమాచారం. అలాగే 'ఘోస్ట్ ఐడీలు' ఉపయోగించి లక్షల ఎకరాల భూ రికార్డులను మార్చినట్లు ఆరోపణలు రావడం మరింత సంచలనంగా మారింది. కొందరు సిస్టమ్‌లోని టైమ్ క్లాక్‌ను మార్చి పాత తేదీలతో రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలుస్తోంది. కేరళకు చెందిన సైబర్ సెక్యూరిటీ ఆడిట్ సంస్థ నిర్వహించిన పరిశీలనలో ఈ అంశాలు బయటపడినట్లు సమాచారం. ఈ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకోవడం, భూ రికార్డుల భద్రతను మరింత బలోపేతం చేయడం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ధరణి పోర్టల్‌కు సంబంధించిన ఈ వ్యవహారం తెలంగాణ రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ప్రభుత్వం చేపట్టబోయే విచారణలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## ప్రియుడితో కలసి భర్తను హత్య చేసిన భార్య

- భర్త కనిపించడం లేదంటూ ఫిర్యాదు
- గుట్టురట్టు చేసిన మియాపూర్ పోలీసులు
- మహారాష్ట్ర సరిహద్దులో శవాన్ని పూడ్చిపెట్టినట్లు గుర్తింపు

హైదరాబాద్,జూలై7 ప్రియుడితో కలసి భర్తను హత్య చేసిన భార్య, ఏమీ తెలియదన్నట్లుగా మిస్సింగ్ కేసు పెట్టింది. భర్త కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. నగరంలోని మియాపూర్‌లో ఈ దారుణం జరిగింది. కట్టుకున్న భర్తను ప్రియుడితో కలిసి భార్య అత్యంత కిరాతంగా హత్య చేసింది. ఆ తరువాత భర్త కనిపించడం లేదంటూ గతేడాది నవంబర్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన మియాపూర్ పోలీసులు.. దర్యాప్తు చేపట్టగా అసలు నిజాలు బయటకు వచ్చాయి. ఏడు నెలల తర్వాత ఈ కేసులో భార్యే హంతకురాలిగా పోలీసులు తేల్చారు. భర్తను భార్యే హత్య చేసి ఆపై కనిపించడం లేదంటూ నాటకం ఆడినట్లు పోలీసులు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా భార్య కాల్ రికార్డ్స్‌ను, సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ఈ క్రమంలో ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. భర్తను చంపి మృతదేహాన్ని మహారాష్ట్ర బోర్డర్ వరకు తరలించి పూడ్చిపెట్టినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక పోలీసుల సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడు పెంటేష్(45)గా గుర్తించారు. తన ప్రేమ వ్యవహారానికి భర్త అడ్డుగా ఉన్నాడనే కారణంతో వెంకటేష్‌ను హత్య చేసినట్లు పోలీసుల విచారణలో భార్య అంగీకరించింది. ప్రస్తుతం నిందితురాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమె ప్రియుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రియుడి కోసం కట్టుకున్న భర్తను భార్య హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరంలకు మహర్దశ

ఇస్తోందని, ఇప్పటికే రూ.85 కోట్ల విలువైన రహదారి పనులు పూర్తి చేశామని, మరో రూ.275 కోట్లతో పలు రహదారి అభివృద్ధి పనులు చేపడుతు న్నామని తెలిపారు. అదనంగా రూ.100 కోట్ల విలువైన కొత్త రహదారి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. పార్టీలు వేర్వేరు అయినప్పటికీ అభివృద్ధి విషయంలో అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, జాతీయ రహదారుల విస్తరణ, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రూ.338 కోట్లతో 140కు పైగా రహదారి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాలు, బస్తీల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. లక్ష్మీరెడ్డి పాలెం వద్ద ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి రూ.338 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరు కావడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఇందులో సుమారు రూ.275 కోట్ల పనులు నేరుగా ఇబ్రహీంపట్నం పరిధిలో చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో 200 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, రహదారుల విస్తరణ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతు న్నాయని చెప్పారు. అలాగే రూ.2,300 కోట్లతో సమీకృత మార్కెట్ ఏర్పాటు ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, భవనాల శాఖ ద్వారా భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాన రహదారులను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఉపాధి, పెట్టుబడులు, ప్రాంతీయ అభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.

# రామాయణ కాలం నుంచి భారత్- ఇండోనేషియా బంధం

కృషి చేస్తున్నాయన్నారు. అక్కడి పార్లమెంటులో మోదీ ప్రసంగిస్తూ.. ఇరుదేశాల మధ్య బలమైన సహకారం ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుకు దోహదపడుతుందన్నారు. ఇండోనేసియా ఎన్నికల వ్యవస్థను ఆధునీకరించడంలో సహాయపడటానికి, ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల అభివృద్ధికి భారత్ సాయం చేస్తుందన్నారు. పహల్గాం ఉగ్ర ఘటన సమయంలో భారత్‌కు అండగా ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, భారత ప్రభుత్వ పథకాలను కాపీ కొట్టామని ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో అంతకుముందు చెప్పిన విషయాన్ని ప్రస్తావించిన మోదీ.. స్నేహితుల మధ్య 'కాపీరైట్‌లు' ఉండవని నవ్వుతూ వ్యాఖ్యానించారు. జకార్తాలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రబోవో మంగళవారం ఉదయం మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. ఎన్నో ఏళ్లుగా మోదీని నిశితంగా గమనిస్తున్నానని.. ఆయన చేపట్టిన అనేక కార్యక్రమాలు, పథకాలను కాపీ కొట్టానని అన్నారు. రెండు దేశాల్లో జనాభా ఎక్కువ ఉండడం, ప్రకృతి విపత్తులు వంటి సమస్యల నేపథ్యంలో వాటిని అధిగమించడానికి భారత్ అనుసరించే పద్ధతులను తాము కూడా పాటిస్తామన్నారు. మోదీ చేపట్టే కార్యక్రమాలలో దేనిపైనా కాపీరైట్ లేకపోవడం సంతోషంగా ఉందంటూ చిరునవ్వులు చిందించారు.ప్రధాని మోదీ ఇండోనేసియాలో పర్యటిస్తున్న క్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక ప్రకటన చేశారు. ఆ దేశంలో ఐఐఎం బెంగళూరు క్యాంపస్ ఏర్పాటుకు ప్రధాని మోదీ ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.

## మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడికి సన్మానం



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)జూలై 07: మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా నియమితులైన గాదె మహేందర్ రెడ్డిని నిడిగొండ సర్పంచ్ బొమ్మ వీరస్వామితో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో మంగళవారం ఘ నంగా సన్మానించారు. కార్యక్రమంలో నిడిగొండ వార్డు సభ్యులు కొలిపాక రాజ్ కుమార్, పల్లపు ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు జక్కుల కుమారస్వామి, లింగాల వెంకట రెడ్డి,యాసోజు రాఘవాచారి, మైలారపు అంజనేయులు, రవి, దేవర ప్రవీణ్ తదితరు లు పాల్గొన్నారు.

## సింగరేణికి తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్ కేటాయింపు??
## కేంద్ర మంత్రిని కలిసిన జనక్ ప్రసాద్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సింగరేణి సంస్థ భవిష్యత్ అవసరాలు, దేశంలో పెరుగుతున్న బొగ్గు డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించనున్నట్లు సమాచారం వెలువడడంతో కార్మికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ విషయాన్ని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, భారత జాతీయ కార్మిక సంఘం (ఐఎన్‌టీయూసీ) ప్రధాన కార్యదర్శి డాక్టర్ జనక్ ప్రసాద్‌కు ఫోన్ ద్వారా తెలియజేసినట్లు ఐఎన్‌టీయూసీ వర్గాలు వెల్లడించాయి.సింగరేణికి కొత్త బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పలు కొత్త బహిరంగ గనుల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జనక్ ప్రసాద్ గతంలో పలుమార్లు కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరారు.ఈ విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. సింగరేణి సంస్థ భవిష్యత్, కార్మికుల ఉపాధి భద్రతను దృష్టిలో ఉంచుకుని తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన మంగళవారం సాయంత్రం వెలువడే అవకాశం ఉందని ఐఎన్‌టీయూసీ నాయకులు పేర్కొన్నారు.ఈ నిర్ణయంపై ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకు కేటాయించడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి సింగరేణి కార్మికుల తరఫున, ఐఎన్‌టీయూసీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త అగ్రిమెంట్ డిమాండ్లపై నేడు జనరల్ బాడీ సమావేశం

- **ఎన్‌టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులకు యునైటెడ్ ఫోరం పిలుపు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఎన్‌టీపీసీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల ప్రస్తుత అగ్రిమెంట్ గడువు 2026 ఆగస్టు 15తో ముగియనున్న నేపథ్యంలో, కొత్త అగ్రిమెంట్ కోసం యాజమాన్యానికి సమర్పించాల్సిన డిమాండ్లపై చర్చించేందుకు జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎన్‌టీపీసీ రామగుండం కాంట్రాక్ట్ వర్కర్స్ యునైటెడ్ ఫోరం ప్రకటించింది.ఈ సమావేశం జూలై 8న (బుధవారం) సాయంత్రం 5.30 గంటలకు గేట్ నంబర్--2 వద్ద నిర్వహించనున్నట్లు తెలిపింది. కొత్త అగ్రిమెంట్‌లో చేర్చాల్సిన కార్మికుల డిమాండ్లపై అభిప్రాయాలు సేకరించి, వాటిని తుది రూపు దిద్దిన అనంతరం ఎన్‌టీపీసీ యాజమాన్యానికి వినతిపత్రాన్ని సమర్పించనున్నట్లు పేర్కొంది.కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు, సంక్షేమం దృష్ట్యా నిర్వహిస్తున్న ఈ జనరల్ బాడీ సమావేశానికి కార్మికులందరూ అధిక సంఖ్యలో హాజరై, తమ సూచనలు తెలియజేసి సమావేశాన్ని విజయవంతం చేయాలని యునైటెడ్ ఫోరం నాయకులు విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీపీసీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బ్యూటీషియన్ శిక్షణ -- దరఖాస్తులకు ఆహ్వానం

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: ఎన్టీపీసీ రామగుండం సంస్థ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) విభాగం, దీప్తి మహిళా సమితి సంయుక్త ఆధ్వర్యంలో పరిసర గ్రామాల మహిళల కోసం మూడు నెలల ఉచిత బ్యూటీషియన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సాయి సేవా సమితి సమీపంలోని వృత్తి శిక్షణ కేంద్రంలో ఈ శిక్షణ అందించనున్నారు.సౌందర్య సేవల రంగంలో నైపుణ్యాలు పెంపొందించుకొని స్వయం ఉపాధి లేదా ఉద్యోగ అవకాశాలను పొందాలనుకునే మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.ఈ శిక్షణకు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు అర్హులు. శిక్షణ కాలం మూడు నెలలు కాగా, సీట్ల సంఖ్య పరిమితంగా ఉండటంతో ముందుగా నమోదు చేసుకున్న వారికి మాత్రమే అవకాశం కల్పించనున్నారు.ఆసక్తి గల మహిళలు జూలై 15, 2026లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు కోసం అర్చనను 6281046137 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

పరిసర గ్రామాల మహిళలు ఈ శిక్షణ ద్వారా వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకునే అవకాశం ఉన్నందున, అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ప్రమాద బాధిత కుటుంబానికి రూ. కోటి పరిహారం ఇవ్వాలి

- **లారీ డ్రైవర్, యజమానిపై హత్య కేసు నమోదు చేయాలి**
- **డా. దుర్గం నగేష్**
- **కోట ఏసురత్నం కుటుంబానికి న్యాయం జరిగే వరకు సమతా సైనిక్ దళ్ పోరాటం**

జ్యోతి నగర్ ఎన్టీపీసీ, జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓసిపి-5 మైన్ ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో న్యూ పోరాటపల్లికి చెందిన కాంట్రాక్టు కార్మికుడు కోట ఏసురత్నం మృతి చెందడం బాధాకరమని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. దుర్గం నగేష్ అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, బాధిత కుటుంబానికి రూ.1 కోటి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సోమవారం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న ఏసురత్నంను ఓసిపి-5 మైన్ ముందు టీఎస్-22-టీ-2855 నంబర్ గల లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. 108 వాహనం ద్వారా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన సమాచారం అందుకున్న వెంటనే గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరినప్పటికీ, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందడం తీవ్ర విషాదకరమన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న నిర్లక్ష్య డ్రైవింగ్‌పై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని డా. దుర్గం నగేష్ కోరారు.నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న లారీ డ్రైవర్‌తో పాటు వాహన యజమానిపై హత్య కేసు సహా కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, బీమా సంస్థ, లారీ యజమాని సంయుక్తంగా రూ.1 కోటి నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం లేదా శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న భారీ వాహనాల నిర్లక్ష్యంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, రోడ్డు భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు సమతా సైనిక్ దళ్, సమతా ఫౌండేషన్ అండగా నిలుస్తాయని, అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టి న్యాయపోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని డా.



దుర్గం నగేష్ స్పష్టం చేశారు.మృతుడు కోట ఏసురత్నం కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## గోదావరిఖని అందమైన నగరంగా
# తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలి..






- **మేయర్ పిలుపు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అందమైన నగరంగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం ఉదయ్ నగర్ పవర్ హౌజ్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కంకణాల మౌనిక తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా తీర్చే క్రమంలో గత ఐదు నెలలుగా డ్రైనేజ్ లలో పూడిక తీత కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతున్నదని అన్నారు . నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ఒక ప్రక్క కాలువలలో పూడిక పూడిక తీత కార్యక్రమం చేపడుతుంటే మరో ప్రక్క అదే కాలువల్లో చెత్త వేస్తుండడంతో యధావిధిగా తయారవుతున్నదని అన్నారు . చెత్త వేయవద్దని ఇన్నాళ్ళూ అవగాహన కల్పించామని ఇక జరిమానాలు విధించక తప్పదని అన్నారు. కేవలం రూ 50/- చెల్లిస్తే నెల రోజుల పాటు ఇంటి ముందుకే వచ్చి చెత్త తీసుకెళ్ళే అవకాశం ఉండగా రోడ్లపై , నాలాల్లో వేయడం సరికాదని అన్నారు . స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని అన్నారు . గత కొన్ని సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోక పోవడంతో బొందల గడ్డ గా మారిన నగరాన్ని నవ నిర్మాణం చేస్తూ రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్న ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ కు సహకరించాలని అన్నారు. గంగా నగర ఫ్లై ఓవర్ ప్రక్కన సర్వీస్ రోడ్డు వెంబడి వెలసిన అక్రమ కట్టడాలతో రహదారి ఇరుకుగా మారి అనేక ప్రమాదాలు జరుగుతున్న నేపధ్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి వాటిని తొలగించడం జరిగిందని అన్నారు. రోడ్డు కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు కూడా తొలగించడం జరిగిందని అన్నారు. రోడ్డు మీద ఉన్న విద్యుత్ స్తంభాలు కూడా వెనక్కి తరలించవల్సిందిగా ఎన్ పి డి సి ఎల్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. పదేళ్లుగా పట్టించుకోని నాలాలో యంత్రాల సహాయంతో పూడిక తొలగించి శుభ్రం చేయడం జరిగిందని అన్నారు. . ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డి .ఇ .ఇ శ్రీకాంత్ , ఎ ఇ తేజస్విని , టి పి ఎస్ నవీన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , జూనియర్ అసిస్టెంట్ చంద్రా రెడ్డి , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సానిటరీ జవాన్ సోమేష్ , వాటర్ సప్లయ్ సూపర్వైజర్ శశి కుమార్ , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు,
# గ్లాసులు పంపిణీ చేసిన ఎన్టీపీసీ రెడ్డి సంక్షేమ సంఘం





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే ఎన్టీపీసీ రెడ్డి సంక్షేమ సంఘం మరోసారి తన సేవాభావాన్ని చాటుకుంది. 2026--27 విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాగిజావ, మధ్యాహ్న భోజనం సౌకర్యవంతంగా తీసుకునేందుకు అవసరమైన 250 ప్లేట్లు, గ్లాసులను సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వివిధ పాఠశాలల్లో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా దుర్గయ్యపల్లి ఉన్నత పాఠశాల, పీకే రామయ్య కాలనీ ప్రాథమిక పాఠశాల, మేడిపల్లి, న్యూ పోరట్‌పల్లి, సుభాష్‌నగర్, ఎన్టీపీసీ జ్యోతినగర్, మల్కాపూర్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు లబ్ధి పొందారు.కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు మందల బక్కరెడ్డి, డాక్టర్ కొసన రాఘవరెడ్డి, అధ్యక్షుడు చల్లా సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంధి రవీందర్ రెడ్డి, కోర్ కమిటీ, కార్యవర్గ సభ్యులు డాక్టర్ వడాల విజయేందర్ రెడ్డి, గాదె తిరుపతి రెడ్డి, గుడిపాటి తిరుపతి రెడ్డి, చందుపట్ల సుధాకర్ రెడ్డి, గుడిపాటి సమ్మిరెడ్డి, కోరండ్ల జనార్దన్ రెడ్డి, ఊట్ల బుచ్చిరెడ్డి, పింగిలి వెంకట్ రెడ్డితో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, గత నెలలో విద్యార్థులకు పాఠశాల బ్యాగులు అందించిన సంఘం, ఇప్పుడు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడం ద్వారా విద్యార్థుల అవసరాలను గుర్తించి సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్టీపీసీ రెడ్డి సంక్షేమ సంఘానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థుల చిరునవ్వే తమ సేవలకు ప్రేరణ అని, సమాజ సేవే తమ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు.

## 12న ఎన్టిపిసిలో 108 కలశాలతో మహా అభిషేకం నిర్వహణకు ఏర్పాట్లు..

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి పర్మనెంట్ టౌన్షిప్ మారుతి పురం లో ప్రాంతంలోని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ ఆదివారం స్వయంభూ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో 108 కలశాలతో మహా అభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఉదయం పవిత్ర భక్తులందరి అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మహా అభిషేకంలో పాల్గొనే భక్తులకు గ్రహ దోషాలు, ఆరోగ్య సమస్యలు, విద్య, ఉద్యోగం, వివాహం, బుద్ధి అభివృద్ధి తదితర అంశాల్లో శుభఫలితాలు కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఈ మహా అభిషేకంలో పాల్గొనదలచిన భక్తుల కోసం టికెట్ ధర రూ.601గా నిర్ణయించినట్లు తెలిపారు. భక్తులు తమ పేర్లను ముందస్తుగా నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 98492 41909, 96509 98002 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 7/ అక్షరం న్యూస్ -:

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్ ) 32 వసంతాల వేడుకలను మంగళవారం మందమర్రి పట్టణంలోని ఎమ్మార్పీఎస్ జెండా వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మందమర్రి మండల అధ్యక్షుడు జీడి సారంగం మాదిగ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఇదిమూడు గ్రామంలో కేవలం 12 మందితో మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం గల్లి నుండి మొదలుకొని ఢిల్లీ వరకు చేరి ఈరోజు వరకి 32 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. అలాగే ఇదే రోజున పద్మశ్రీ అవార్డు గ్రహీత, మాదిగల ఆరాధ్య దైవం, తన జీవితాన్నే పోరాటాలకు అంకితం చేసిన మహనీయుడు, ఎస్సీలలో వర్గీకరణ జరిగితేనే మాదిగలకు న్యాయం జరుగుతుందని ఏ బి సి డి వర్గీకరణ జరిగేదాకా నిరంతరం పోరాటానికి కృషిచేసి వర్గీకరణ సాధించిన మందకృష్ణ పుట్టినరోజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆసంపెల్లి శివకుమార్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజ్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు అసంపల్లి అనిల్ మాదిగ, విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు రామ్ శీను, వాసాల శంకర్, వాసాల సంపత్, సంగి సంతోష్, మంతెన సుమన్, కంబాల రాజనర్సు, గొల్లపల్లి ఓదెలు, మిట్టపల్లి బాపు, సంగి రవి, సప్పిడి శ్రీనివాస్, నందిపాటి రవి, చిలుముల భాస్కర్, బచ్చల కిషోర్, మెరుగు శీను, చిలుముల కుమార్, నందిపేట రాజ్ కుమార్, కలవల లక్ష్మణ్, దాసరి ఎల్లారం, తోకల కొమ్ములు, తోకల దుర్గయ్య, వేల్పుల రాజారాం, వేల్పుల రవి, లింగంపల్లి శ్రీధర్, రత్నం మొగిలి, కాదాసి మొగిలి, డిజె సామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ములుగు/నూగూరు వెంకటాపురం/జూలై 7/ అక్షరం న్యూస్:-

మండల కేంద్రంలోని అతిథి గృహం వద్ద మంగళ వారం ఎం ఆర్ పి ఎస్ 32వ ఆవిర్భావ దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘ మండల అధ్యక్షులు యాసం రమేష్ జెండా ఆవిష్కరించారు.సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మ దినాన్ని పురస్కరించు కొని కేకు కోసి మితా యిలు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..మాదిగల ఆత్మగౌరవం...మాదిగ ఉపకులాలకు తరతరాలుగా జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఉద్భవించడం జరిగిందని అన్నారు.మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని 1994 జులై 7న ఎమ్మా ర్పీఎస్ ఆవిర్భవించిందన్నారు.ఆయన నాయక త్వంలో యావత్ మాదిగ జాతి ఉద్యమించి మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు సాధించడం జరిగిందని అన్నారు.మాదిగ జాతి పక్షాన కాకుండా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందా లని సామాజిక కోణంలో ఉద్యమించి సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగకే చెందుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ యాసం మహేష్ కోగిల మల్లికార్జున్ చిట్యాల సాగర్ తిప్పనపల్లి వెంకటేష్,చెన్నం శివ వేల్పుల వెంక టేష్ తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రీయంగా దర్యాప్తు చేయాలి: సీపీ అంబర్ కిశోర్ ఝా





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నేరాల దర్యాప్తును శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు.

మంగళవారం కమిషనరేట్లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి,మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,డ్యూటీ మీట్ అనేది కేవలం అవార్డులు,రివార్డులు అందుకోవడానికి నిర్వహించే కార్యక్రమం కాదని, పోలీస్ సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి,రోజువారీ విధుల్లో స్వీయ సమీక్ష చేసుకునేందుకు ఇది ఉత్తమ వేదిక అని అన్నారు.పోటీల్లో గెలుపు,ఓటముల కంటే పాల్గొనే అధికారులు పొందే అనుభవమే ముఖ్యమని,డ్యూటీ మీట్లో నేర్చుకున్న అంశాలను తమ యూనిట్లలో అమలు చేస్తే పనితీరు మరింత మెరుగుపడుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో నేరాల దర్యాప్తులో ఎదురయ్యే సవాళ్లకు సంబంధించిన మెళకువలను నేర్చుకునే అవకాశం ఈ డ్యూటీ మీట్ ద్వారా లభిస్తుందని చెప్పారు.శాస్త్రీయ దర్యాప్తు, వేలిముద్రల విశ్లేషణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,కేసుల దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకునేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే సంక్లిష్టమైన కేసుల పరిష్కారంలో పోలీసులు తమ ఆలోచనలు, అనుభవాలను పరస్పరం పంచుకోవడానికి డ్యూటీ మీట్లు దోహదపడతాయని తెలిపారు. ఈ డ్యూటీ మీట్లో ప్రతిభ కనబరిచిన అధికారులు కాళేశ్వరం జోన్ తరపున హైదరాబాద్లోని మల్కాజిగిరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొంటారని వెల్లడించారు.కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు.

సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో ఫోరెన్సిక్ సైన్స్,క్రిమినల్ ఇన్వెస్టిగేషన్,క్రిమినల్ లా,రాత పరీక్ష, మెడికో-లీగల్,క్రైమ్ సీన్ ఫొటోగ్రఫీ అంశాలపై రాత, ప్రాయోగిక పరీక్షలు నిర్వహిస్తారు.

యాంటీ సబోటేజ్ చెక్ విభాగంలో వాహనాల త ని ఖీ , ప్రా ం గ ణా ల తనిఖీ,గదుల తనిఖీ, యాక్సెస్ కంట్రోల్ అంశాలపై పోటీలు నిర్వహిస్తారు.

కంప్యూటర్ అవగాహన విభాగంలో కంప్యూటర్ అవగాహన,ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలపై పరీక్షలు నిర్వహిస్తారు.

డాగ్ స్క్వాడ్ పోటీలు విభాగంలో ట్రాకింగ్, పేలుడు పదార్థాల గుర్తింపు, మాదకద్రవ్యాల గుర్తింపు వంటి అంశాల్లో పోటీలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,టాస్క్ ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్,ప్రవీణ్ కుమార్, సీసీఎస్ ఇన్స్పెక్టర్లు గోపి, బాబూరావు,సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు,ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్,ఆర్ఐలు దామోదర్,శేఖర్, మల్లేశం,పెద్దన్న, రమేష్తో పాటు కాళేశ్వరం జోన్ పరిధిలోని వివిధ జిల్లాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలకు వివిధ సంఘాల మద్దతు





- **9వ రోజుకు చేరిన సీఎంఓఏఐ ఆందోళన**

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జులై 7: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి అధికారుల సంఘం (సీఎంఓఏఐ) ఆధ్వర్యంలో రామగుండం--1 ఏరియాలో కొనసాగుతున్న అధికారుల రిలే నిరాహార దీక్షలు సోమవారం 9వ రోజుకు చేరుకున్నాయి. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అధికారులు చేపట్టిన దీక్షలకు వివిధ కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు, పదవీ విరమణ చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు సంఘీభావం ప్రకటించి శిబిరాన్ని సందర్శించారు.

దీక్షా శిబిరాన్ని పదవీ విరమణ చేసిన జనరల్ మేనేజర్ త్యాగరాజు, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, మాజీ మేయర్ బంగి అనిల్ కుమార్, బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య, ఉపాధ్యక్షుడు కె. మహేష్, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు ఎం. మహేష్, జీడీకే సీఎం పిట్ కార్యదర్శి జి. ప్రభుదాస్, మైనింగ్ స్టాఫ్ సూపర్వైజర్స్ ప్రతినిధి సాయి, జీడీకే--2 సపోర్ట్ ఉద్యోగులు, జీడీకేసీఎం ఈపీ ఆపరేటర్ శ్రీనివాస్, జీడీకేసీఎం ఓసీ--5కు చెందిన పీసీ పటేల్ ఓబీఆర్ కంపెనీ స్థానిక ఉద్యోగులు తదితరులు సందర్శించి అధికారుల పోరాటానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారుల న్యాయమైన హక్కుల సాధనకు తమ సంఘాలు అండగా ఉంటాయని హామీ ఇచ్చారు. సమస్యలను యాజమాన్యం సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. అధికారుల ఐక్యతతో సాగుతున్న ఈ ఉద్యమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అధికారులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా పోరాటాన్ని కొనసాగిస్తూ రిలే దీక్షల్లో పాల్గొన్నారు. అధికారులు ఐక్యతతో ఉద్యమాన్ని విజయవంతం చేసి తమ హక్కులను సాధించుకుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

తొమ్మిదో రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న అధికారులు:

అనిల్ గబాలే -- ఎస్ఓఎం, జీడీకే సీఎం (2, 2ఏ & 5)

బి. బ్రహ్మాజీ రావు -- ఎస్ఓఎం, క్వాలిటీ విభాగం

ఎం. రవీందర్ రెడ్డి -- పర్సనల్ మేనేజర్, జీఎంఓ

కె. రాజేష్ బాబు -- మేనేజర్, ఐటీ, ఆర్జీ-1

డాక్టర్ జె. మద్దిలేటి -- మెడికల్ సూపరింటెండెంట్ (స్పెషలిస్టు), ఏరియా ఆసుపత్రి, రామగుండం

జి. హనుమంతరావు -- సీనియర్ పర్సనల్ అధికారి, జీఎంఓ

ఎం.డి. అక్రమ్ అలీ ఖాన్ -- అండర్ మేనేజర్, త్రీడీ లేజర్ స్కానర్, ఆర్జీ ప్రాంతం

ఎం.డి. ఫిరోజ్ -- సీనియర్ అకౌంట్స్ అధికారి, అంతర్గత తనిఖీ విభాగం, ఆర్జీ ప్రాంతం

ఎ. రాజు -- డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఎంఎస్), జీడీకే-1 ఇంక్లైన్

ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ,



అధికారుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.





## ఏటిసి భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్/జులై 7/అక్షరంన్యూస్ :నారాయణఖేడ్ మండల ప రిధిలోని జుక్కల్ శివారులో నూతనంగా ని ర్మించతలపెట్టిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెం టర్ (ఏటీసీ) భవననిర్మాణస్థలాన్ని మంగ ళవారం స్థానిక ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో అధి కారులతో కలిసి పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆయన అధికారులతో కలిసి స్థలా నికి సంబంధించిన వివరాలను, మ్యాప్‌ను పరిశీలించి, పనుల ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు.అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గ యువతకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను అం దించి,వారికి ఉన్నతమైన ఉపాధి అవకాశా లు కల్పించాలనే సంకల్పంతో ఈ ఏటీసీ భ వనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రతిష్టాత్మక ఏటీసీభవననిర్మాణపనుల శం కుస్థాపన కార్యక్రమానికి ఈ నెల 9వ తేదీన తెలంగాణ రాష్ట్రకార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి సంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వ ర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథి గా విచ్చేస్తున్నారని ఎమ్మెల్యే వెల్లడించారు. మంత్రి పర్యటనను పురస్కరించుకొని ఎ లాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్ల ను పక్కాగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.నారా యణఖేడ్ ప్రాంత ప్రగతికి,నిరుద్యోగ యువ త భవిష్యత్తుకు ఈ కేంద్రంఎంతగానో దోహ దపడుతుందని,ఈశంకుస్థాపన కార్యక్రమా న్ని ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరైవిజయవంతం చేయాల నిఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతిని ధులు, వివిధ శాఖల అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## గరిష్ఠ చిల్లర ధర కంటే ఎక్కువకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు: జిల్లా వ్యవసాయ అధికారి



సూర్యాపేట/నేరేడుచర్ల, జూలై 7: అక్షరం న్యూస్:
గరిష్ఠ చిల్లర ధర కంటే ఎక్కువ ధరలకు ఎరువులు విక్రయిస్తే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం నేరేడుచర్ల మండలంలోని జయలక్ష్మి ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా బిల్లుల పుస్తకాలు, నిల్వ నమోదు పుస్తకాలు, గోదాంలోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. అనంతరం డీలర్లకు పలు సూచనలు చేస్తూ, గరిష్ఠ చిల్లర ధర కంటే ఎక్కువకు ఎరువులు విక్రయించరాదని స్పష్టం చేశారు.జిల్లాలో ఎక్కడైనా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారి లేదా జిల్లా వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలని రైతులకు సూచించారు.జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.



### జిడికే 11 ఇంక్లైన్ గనిలో వర్షాకాల

# ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు, ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. ప్రసన్న కుమార్ గారి ఆధ్వర్యంలో మంగళవారం జిడికే -11 ఇంక్లైన్ గని వద్ద కార్మికులకు వర్షాకాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డా. కె. పద్మ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, వైరల్ జ్వరాలు, జలుబు, దగ్గు తదితర వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఇటువంటి వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ తమ నివాసాలు, కార్యాలయాలు మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూడటం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని వివరించారు.అలాగే మరిగించి చల్లార్చిన తాగునీటిని వినియోగించడం, తాజాగా వండిన ఆహారం తీసుకోవడం, పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శారీరక రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. జ్వరం, శరీర నొప్పులు, తలనొప్పి, అలసట వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని సూచించారు.వర్షం సమయంలో అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు గొడుగు లేదా రైన్‌కోట్ ఉపయోగించాలని, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి జాగ్రత్త గా ప్రయాణించాలని సూచించారు. ముఖ్యంగా గని కార్మికులు విధుల నిర్వహణలో వ్యక్తిగత భద్రతా పరికరాలు (గ్రాజు) ధరించి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు వర్షాకాలంలో ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు సూచనలను తెలుసుకొని తమ సందేహాలను వైద్య అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిడికే -11 ఇంక్లైన్ ఇంక్లైన్ గని మేనేజర్ శ్రీ మాథ్యూస్ జాన్సన్, గ్రూప్ ఇంజనీర్ శ్రీ నారాయణమూర్తి, పిట్ ఇంజనీర్ శ్రీ డి. శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీ వి. లక్ష్మీనారాయణ, సంక్షేమ అధికారి శ్రీ రవీందర్, ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీ జి. నరేష్, ఇతర అధికారులు, సూపర్వైజర్లు మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రవి కుటుంబాన్ని ఆదుకోవాల్సింది పోయి అబండాలా

- సర్పంచ్, పాలకవర్గం పనులు చేయించడం తప్పా!
- సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు

రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 07 అక్షరం న్యూస్:
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో దురదుష్టవశాత్తు జరిగిన మెట్టు రవి ప్రమాద సంఘటనపై సానుభూతి తెల్పవల్సిన కొందరు నాయకులు, అధికారులు, సిబ్బందిపై సానుభూతి తెలుపడం సిగ్గు చేటుగా ఉందని పంచాయితీ పాలకవర్గం, గ్రామ నాయకులు సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ బల్బులు అమర్చే క్రమంలో గత నెల 30వ తేదీ ఏఎల్ఎం తిప్పిరిశెట్టి రమేష్ కు సాయంత్రం 4.40 గంటలకు రవి ఫోన్ చేసి 3 నిమిషాల 18 సెకండ్ల మాట్లాడిన విషయంను గుర్తు చేశారు. ఫోన్ లో డిస్ప్లే పై క్లియర్ గా ఫోన్ నెంబర్ ఉందన్నారు. విద్యుత్ ను బంద్ చేయాలనీ రవి కోరే సమయంలో అక్కడ పంప్ ఆపరేటర్ కండె సంజీవ్, ఆ ప్రాంత ఇంటి యజమాని పబ్బ మొగిలి ఉన్నారని వారు తెలిపారు. పోలీసులు విచారణ చేసి ఎఫ్ఐఆర్ నెం:104/2026, తేదీ:02/07/2026 రోజున యు/ఎస్ 125(ఎ) బిఎన్ఎస్ కేసు నమోదు చేసిన విషయాన్నీ గుర్తు చేసారు. గత నెలలో తాత్కాలిక హెల్పర్ గా నియమించి గ్రామ ఏఎల్ఎం రమేష్ కు పరిచయం చేశామని, అప్పటి నుండి ప్రతి రోజు విద్యుత్ బల్బులు పెట్టె క్రమంలో మెట్టు రవి ఏఎల్ఎం కు ఫోన్ చేస్తున్న విషయాన్నీ ప్రజలు గ్రహించాలని కోరారు. సంఘటన జరిగిన వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ లో రవి చికిత్స పొందుతున్నాడు. గతంలో ఇదే గ్రామంలో ఒక జిపి హెల్పర్ రెండుసార్లు విద్యుత్ షాక్ కు గురై కిందపడగా, అప్పుడు కూడ ఇదే నాయకులు ఉన్నారు కదా! మరి మీరు ఏమి న్యాయం చేసారో తెలియచేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా అభివృద్ధి జరుగుతూ ఉంటే, ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టంగా భావిస్తున్నాం. ఈ సంఘటనను రాజకీయకోణంతో చూడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు. బాధితుడు రవికి అండగా ఉండాల్సిన బాధ్యత గల కొందరు నాయకులు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి "చే" యూత నివ్వడం మూర్ఖత్వమన్నారు. సంఘటనను ఎవ్వరు తప్పి పట్టించే అవకాశం ఉండదని, ఆ సమయంలో అక్కడ ఎందరో ప్రత్యేక సాక్షులున్నారని తెలిపారు. రాజకీయాలు ఎక్కడ చేయాలో! ఎక్కడ చేయకూడదో! అనే అంశాన్ని ప్రజలు సూక్ష్మంగా గ్రహిస్తున్నారు. సర్పంచ్, పాలకవర్గం పై బురదజల్లే రాజకీయాలను ప్రజలే పరిశీలిస్తున్నారు. ఏది ఏమైనా మెట్టు రవి విద్యుత్ ఘాతానికి కారణమైన విద్యుత్ ఏఎల్ఎం రమేష్ ను తక్షణమే అరెస్ట్ చేయాలనీ, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో కోరుతున్నాం.

**విచారణ లేకుండానే ఏఈ స్టేట్మెంట్ ఇవ్వడం సిగ్గు చేటు:-**

రామగిరి విద్యుత్ ఏఈ కె.మహేందర్ రెడ్డి ఎలాంటి విచారణ చేయకుండానే ఈ సంఘటనపై స్టేట్మెంట్ ఇవ్వడం సిగ్గు చేటు. పూర్తి స్థాయిలో విచారణ అనంతరం ఏఈ వివరణ ఇవ్వవల్సి ఉండగా, ఏకపక్ష నిర్ణయం ప్రకటించడం విడ్డురంగా ఉంది. మా ఏఎల్ఎం ఫోన్ మాట్లాడలేదని చెప్పి మరుసటి రోజు చెప్పుల కోసం రవి ఫోన్ చేసాడని చెప్పడంపై ఆయన ద్వంద వైఖరి బయటపడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళికప్రశాంత్, బీజేపీ మండల అధ్యక్షులు కొండు లక్ష్మణ్, వార్డ్ సభ్యులు పబ్బ స్రవంతివెంకటేష్, జక్కుల పద్మచందన్, కెక్కర్ల ఉషఅశోక్, కలవేన రవి, అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, మాజీ ఎంపిటిసి ధర్ముల రాజసంపత్, మాజీ వార్డ్ మెంబర్లు కొవ్వూరి సురేష్, బొంగురాల రవి, ఉడుత శంకర్, నాయకులు బాద్రపు కిష్టయ్య, పానుగంటి వీరేశం, బాద్రపు రంగయ్య, పబ్బ మొగిలి, ఒర్రె సురేష్, వేగోళపు మల్లయ్య, కొప్పుల రవీందర్ రావు, సందవేన కుమార్, బోగే సతీష్, ముక్కెర సతీష్, ముడుసు నర్సయ్య, కొండు వేణు,బెజ్జాల రాజేందర్, రఘు రామరాజు, ఎలుక గట్టయ్య, సింగనవేన రవి, జక్కుల రాజయ్య, లింగంపల్లి రాజురెడ్డి, పానుగంటి ప్రశాంత్, బండి రాజు, మెడగొండ రవి, మండలి శంకర్, ముక్కెర మణిదీప్, పబ్బ వెంకటేష్, ఇజ్జగిరి సంపత్, ఉడుత ఎల్లయ్య, పబ్బ సది, మండలి శ్రీనివాస్, దాసరి మల్లి, మెడగొండ కత్తిమహేష్, పిట్ల శేఖర్, ఎలుక కుమార్, కనవేన ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి మనుగడకు ముప్పు





- **సమస్యల పరిష్కారానికి అధికారులకు ఏఐటీయూసీ మెమోరాండం**

రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూలై 7 (అక్షరం న్యూస్):
సింగరేణి ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ -1, ఓసీపీ -2, ఏ ఎల్ పి , సి హెచ్ పి గనుల్లో సోమవారం ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి. రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డి.టి. రావు ఆధ్వర్యంలో గేటు మీటింగ్‌లు నిర్వహించి, కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ యాజమాన్యానికి మెమోరాండం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ బకాయిలుగా ఉన్న రూ.52 వేల కోట్లను చెల్లించకపోవడం వల్ల సింగరేణి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆరోపించారు. దీనివల్ల కార్మికులకు అవసరమైన పనిముట్లు, యంత్రాల స్పేర్ పార్ట్స్, రక్షణ పరికరాలు సమకూరడం లేదని, జీతాల చెల్లింపులు, గనుల నిర్వహణపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. గనుల్లో కనీస వసతులు కూడా కల్పించలేని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.

సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, జీఎం కమిటీల్లో తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేయాలని, టెక్నీషియన్లకు అవసరమైన పనిముట్లు, షావెల్స్, డోజర్లు, గ్రేడర్లు, డంపర్లకు అవసరమైన స్పేర్ పార్ట్స్, కార్మికులకు పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్ (పి పి ఈ ) తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని మెమోరాండంలో డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఏరియా కార్యవర్గ సభ్యులు, ఓసీపీ -1, ఓసీపీ -2, ఏ ల్ పి, సిహెచ్పి గనుల పిట్ కార్యదర్శులు ఈ. గంగాధర్, ఎం. సురేష్, జి. శ్రీనివాస్, ఎన్. రమేష్, ఎ. పోచయ్య, జీఎం కమిటీ సభ్యులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ, వర్క్ కమిటీ, క్యాంటీన్, టెంపుల్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం



సూర్యాపేట/నేరేడుచర్ల, జూలై 7: (అక్షరం న్యూస్)

పీఆర్టీయూ నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు. నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, ఆరు డీఏల విడుదల కోసం పీఆర్టీయూ రాష్ట్ర శాఖ, ఎమ్మెల్సీ పాల్ రెడ్డి నిరంతరం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో సభ్యత్వం నమోదు చేసుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కే. వెంకట్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కే. శ్రీనివాస్ రెడ్డి, కందిమల్ల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్. దీప్లా నాయక్, రాష్ట్ర కార్యదర్శి డి. శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సీహెచ్. వెంకన్న, మండల శాఖ ఉపాధ్యక్షులు డి. నాగయ్య, నాగరాజు, బికోజి, జానకి రాములు, శ్రీనివాస్, రామ్మూర్తి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎమ్ ఆర్ ఎఫ్ చెక్కును అందజేసిన మా జీ ఎమ్మెల్యే: భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ :కంగ్టి /జులై 7/అక్షరం న్యూస్ :కంగ్టి మండల పరి ధిలోని సుక్కల్ తీర్థ్ గ్రామానికి చెందిన గజి రేమీనా ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన60,000రూపాయల చెక్కును, నా రాయణఖేడ్ మాజీఎమ్మెల్యే మహారెడ్డి భూ పాల్ రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ప రమేష్ తో పాటు పార్టీ నాయకులు, కార్య కర్తలుపాల్గొన్నారు.

## రైతులకు పత్తి విత్తనాల పంపిణీ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 07: మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టవిటీ అనే పథకంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల పరిధిలోని రైతులకు మండల వ్యవసాయ అధికారి అక్కిరెడ్డి కరుణాకర్ మంగళవారం పత్తి విత్త నాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కరుణాకర్ మాట్లాడుతూ అధిక సాంద్రత పద్దతి. సాలు పద్ధతిలో సాగు చేసే రైతులకు సమగ్ర పంట యాజమాన్యం కింద పత్తి విత్తనాలను సరఫరా చేయడం జరుగుతుం దని, ఒక పత్తి ప్యాకెట్కు ఒక రూపాయి చెల్లించి రైతులు తీసుకపోవచ్చునని తెలిపారు. ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ కార్యాలయంలో కాని వ్యవసాయ విస్తరణాధికారులను కాని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తర్ణాధికారులు కరుణాకర్, కల్పన. శివుడు. కీర్తిస్నేహ. అజయ్. రైతులు అరవింద్, దేవేందర్ రెడ్డి, మల్లేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్టీపీసీలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథక లబ్ధిదారుల సమావేశం

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం లబ్దిదారులతో బుధవారం ఉదయం 10.00 గంటలకు ఎన్ టి పి సి, పి టి ఎస్ లో ఉన్న కాకతీయ కల్యాణ మండపం లో సమావేశం ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ),రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ తెలిపారు.

ఇందిరమ్మ ఎల్ 2 జాబితాలో ఉన్న లబ్ధిదారులను ఎల్ 1 లో చేర్చుటకు తమ స్థలానికి సంబంధించిరిజిస్టర్ సేల్ డీడ్/ గిఫ్ట్ సేల్ డీడ్ / ప్రభుత్వం ఇచ్చిన పట్టా / పొసెషన్ సర్టిఫికెట్ /ఇంటి పన్ను రశీదు తో సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

# ప్రజలకు అందుబాటులో పోలీస్, బాధితులకు బరోసా..

- జాతీయ రహదారిపై రాత్రింబవళ్ళు పోలీస్ పెట్రోలింగ్...
- రహదారి భద్రత కు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు....
- విధులు నిర్వహణ, పోలీసు సేవల పట్ల పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేసిన ఎస్పి నరసింహ




సూర్యాపేట టౌన్ జులై 07 అక్షరం న్యూస్

సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ మంగళవారం ఉదయం మునగాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేసి ఫిర్యాదుల నిర్వహణ, ఫిర్యాదులపై పోలీసు సేవలు, బాధితులతో పోలీసు వ్యవహరించి తీరు, రికార్డ్ నమోదు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి బాధితునికి భరోసా కల్పించే విధంగా రిసెప్షన్ సెంటర్ సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డ్స్, కేసుల స్థితిగతులు, సాంకేతికత సద్వినియోగం, సీసీ కెమెరాలు నిర్వహణ, సమస్యాత్మక వ్యక్తుల రికార్డుల నిర్వహణ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. సిబ్బంది పనితీరు, సేవల్లో సామర్థ్యం అంశాలను తనిఖీ చేశారు. జాతీయ రహదారి వెంట నిరంతరం గస్తీ నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు పోలీసు సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. పోలీసు సేవలో పనితీరును ప్రతి సిబ్బంది మెరుగుపరుచుకుని ఆధునిక పోలీస్ అనుసరిస్తూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారిపై రాత్రింబవళ్లు పోలీస్ శాఖ పెట్రోలింగ్ నిర్వహిస్తుందని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై పోలీస్ శాఖ పూర్తిస్థాయి నిగా వచ్చిందని వీటికి పాల్పడే వారిని ఉపేక్షించమని అన్నారు.ఎస్పీ వెంట మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, ఏ ఎస్ఐ రత్నం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి





- ఆర్డీవో...

సూర్యాపేట/నేరేడుచర్ల, జూలై 7: అక్షరం న్యూస్:

గారప ఎన్నికలకు అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని గారప ఆర్డీవో తెలిపారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమంపై గారప చైర్మన్ శ్రీకాంత్ వెంకటరెడ్డి, తహసీల్దార్ యన్. శ్రీనివాసులు, కంప్యూటర్ శిక్షణ బోధకుడు నాగరాజు, బీఎల్‌వోలు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరికి అవకాశం కల్పించి, ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో చేపట్టాలని అన్నారు.బూత్ స్థాయిలో క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించి, ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించాలని బీఎల్‌వోలకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అవగాహన కల్పిస్తూ ూ×= కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వర్షాకాలానికి ముందే కాలువల ప్రక్షాళన..

# రెండో వార్డులో కౌన్సిలర్ ప్రత్యేక పర్యవేక్షణ





సూర్యాపేట/నేరేడుచర్ల, జూలై 7: అక్షరం న్యూస్:

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురికి కాలువల శుభ్రత పనులు చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి ఆదేశాల మేరకు రెండో వార్డు కౌన్సిలర్ యారవ లక్ష్మి శ్రీనివాస్ స్వయంగా పర్యవేక్షిస్తూ కాలువలను శుభ్రం చేయిస్తున్నారు.రెండో వార్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలోని మురికి కాలువ గడ్డి, చెత్తతో పూర్తిగా పూడిపోవడంతో ప్రత్యేకంగా శుభ్రపరిచే పనులు చేపట్టారు. వర్షాకాలంలో మురుగునీరు నిల్వ ఉండకుండా, దోమల వ్యాప్తి, దుర్వాసన నివారించేందుకు కాలువల్లో పేరుకుపోయిన గడ్డి, చెత్తను తొలగిస్తున్నారు.ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగుతాయని కౌన్సిలర్ యారవ లక్ష్మి శ్రీనివాస్ తెలిపారు. స్థానికులు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు.

# ఎవరైనా వేధింపులకు పాల్పడితే సహించవద్దు

- షీ టీమ్స్‌ను ఆశ్రయించండి.
- మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్సై హైమ.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 7/ అక్షరం న్యూస్ -:

వేధింపులకు ఎవరు పాల్పడిన సహించవద్దని న్యాయం కోసం స్వీటీంలో షీ టీమ్స్ ను ఆశ్రయించాలని జిల్లా షీ టీమ్ ఎస్సై హైమ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంచిర్యాల డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో, మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్.ఐ. హైమ ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహన పెంపొందించేందుకు మంగళ వారం మంచిర్యాల జిల్లా మందమర్రి లోని జిల్లా తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు నిర్వహించారు. షీ టీమ్ సిబ్బంది మహిళల కోసం అమలు చేస్తున్న భద్రతా చర్యలు, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమరవాణా,ట్రాఫిక్ నియమాలు, టి-సేఫ్ యాప్ మరియు షీ టీమ్స్ సేవల గురించి సమగ్రంగా వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచిస్తూ,హెల్ప్‌లైన్ నంబర్లు డయల్ 100, రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385 లను తెలియజేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా పటిష్ట చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మహిళలు ఎటువంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు శ్రవణ్, శ్రీలత, ప్రిన్సిపాల్ సారా తస్నీం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మదన్ మోహన్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 7/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ మంగళవారం సదాశివ నగర్ మండలం కుప్రియాల్ గ్రామంలో ప ర్యటించి పలువురిని పరామర్శించారు.గ్రా మ మాజీ సర్పంచ్ గంగారెడ్డి సతీమణి అ నారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెం దిన నేపథ్యంలో, ఎమ్మెల్యే మదన్ మోహ న్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. ఈ సందర్భంగా కు టుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి యజేస్తూ,మనోధైర్యం కోల్పోకుండా ఉండా లనివారిలో ధైర్యాన్ని కల్పించారు.అనంత రం అదే గ్రామానికి చెందిన డాక్టర్ అకం బా లరాజ్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వైద్య సేవ లు అందేలా సహకారం అందిస్తామని హా మీ ఇస్తూ,వారుత్వరగాసంపూర్ణ ఆరోగ్యం తో కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో కుప్రియాల్ గ్రామ సర్పంచ్, ఉపస ర్పంచ్, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతిని ధులు, యువజన, మహిళా నాయకులు, కార్యకర్తలు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ దరఖాస్తుల భర్తీలో ప్రజలకు ముస్లిం వెల్ఫేర్ కమిటీ సహకారం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 7/అక్షరం న్యూస్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల భర్తీలో ఇబ్బందు లు ఎదుర్కొంటున్న ప్రజలకు,ఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో సహాయం అందిస్తున్నారు. ఫారాల నుసక్రమంగా నింపించి, సంబంధిత అధికారులకు సమ ర్పించేలా అవగాహన కల్పిస్తున్నారు. తెలంగాణలో ప్ర త్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో ఫారాలను ఎలా నింపాలో తె లియక పలువురు ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.ఈ నేపథ్యంలో ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యం లో ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాల్ లో గత నాలుగు రో జులుగా ప్రజలకు ఎస్ఐఆర్ దరఖాస్తుల భర్తీలో సహా యం అందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎలాంటి తప్పులు, కొట్టివేతలు లేకుండా ఫారాల ను పూర్తిగానింపి, సంబంధిత బీఎల్వోలకు గడువులో పు సమర్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓట రు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటరు వివరా లను సరిచూసుకుని అవసరమైన మార్పులు చేసుకో వాలని కోరారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకా రాలు అందించేందుకు ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఎల్లప్పు డూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# ఘనంగా దాటుడు పండుగ సంబురాలు



భద్రాద్రి కొత్తగూడెం / జూలూరుపాడు / జూలై 07 / అక్షరం న్యూస్ –: లంబాడీల గిరిజన సంప్రదాయ పండుగ దాటుడు పండుగ ను ఎంతో ఆనందంగా వారి సాంప్రదాయ పద్ధతుల్లో మండలంలో పలు గ్రామాల్లో సంబురాలను మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. వారి సంస్కృతి సాంప్రదాయంలో భాగంగా శీతల భవాని గ్రామ దేవతకు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, పశు సంపద వృద్ధి చెందాలని, అనారోగ్యాల బారిన పడకుండా కాపాడాలని శీతల భవాని మాతను వేడుకున్నారు. ఈ సందర్భంగా డప్పు దరువులతో వారి సాంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శిస్తూ, ఆటపాటలతో పిల్లలు, పెద్దలు, మహిళలు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఒకరికొకరు శీతల (దాటుడు) పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# వాస్తవాలు పక్కన పెట్టి బురద జల్లడం సరికాదు

- నా భూమిపై ఆరోపణలు నిరాధారం.
- అధికారిక సర్వే ప్రకారమే పట్టాదారు పాస్ పుస్తకం పొందా.
- ఆరోపణలను ఖండించిన ముంజంపల్లి లింగమూర్తి.




పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / జూలై 07 / అక్షరం న్యూస్ –:

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని ఎలిగేడు గ్రామ సర్వే నంబర్ 226లో తన భూమికి సంబంధించి వస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని,క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి విచారణ మరియు సర్వే నిర్వహించిన పిమ్మటే అధికారులు నిబంధనల ప్రకారం తనకు పట్టాదారు పాస్ పుస్తకాన్ని మంజూరు చేశారని ముంజంపల్లి లింగమూర్తి స్పష్టం చేశారు.మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ,తనపై మరియు రెవెన్యూ అధికారులపై సింగిరెడ్డి రామచంద్ర రెడ్డి కుటుంబం చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ముంజంపల్లి లింగమూర్తి,ముంజంపల్లి సదయ్ మాట్లాడుతూ 2015లో చట్టపరమైన పత్రాలతో కొనుగోలు చేసిన తన భూమిని,ఎటువంటి నోటీసులు లేకుండా ఆక్రమించేందుకు రామచంద్ర రెడ్డి కుటుంబం ప్రయత్నిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో రైతు బంధు పథకంలో తన పేరు తొలగించినప్పుడు,కలెక్టర్ జోక్యంతో క్షేత్రస్థాయి సర్వే జరిపించి హక్కులను పొందినప్పటికీ, ప్రస్తుతం సింగిరెడ్డి రామచంద్ర రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు లేనిపోని అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.సర్వే నంబర్ 226లో తనకు దక్కిన 18 గుంటల భూమి విషయంలో ఎటువంటి అక్రమాలు జరగలేదని, రెవెన్యూ, సర్వే, ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తన పేరును రికార్డుల్లో నమోదు చేశారని తెలిపారు.గతంలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా సర్వే నిర్వహించి,వాస్తవాలు నిర్ధారణ అయిన తర్వాతే రికార్డులను పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు. రామచంద్రారెడ్డి కుటుంబానికి సంబంధించిన అసలు భూమి విస్తీర్ణం 8 ఎకరాల 35 గుంటలు మాత్రమేనని, కానీ వారు రిజిస్ట్రేషన్ పత్రాలలో దీనిని 9 ఎకరాల 10 గుంటలుగా తప్పుగా చూపిస్తున్నారని లింగమూర్తి ఎత్తిచూపారు. ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఆర్ అండ్ బి శాఖకు వారి భూమి నుండి 15 గుంటలు వెళ్ళినప్పటికీ, దానికి ప్రభుత్వం నుండి ఇప్పటికే లబ్ధి పొందుతూనే, భూమి పోతుందనే భయంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.ఈ ఆరోపణలకు సంబంధించిన నిజాన్ని నిరూపించే అన్ని పత్రాలను ఇప్పటికే సంబంధిత అధికారులకు సమర్పించినట్లు వారు తెలిపారు.క్షేత్రస్థాయిలో వాస్తవాలు ఇలా ఉండగా, కొంతమందితో కలిసి తనను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదని,తన ప్రతిష్టను దిగజార్చేలా వ్యవహరించడం మానుకోవాలని వారు హితవు పలికారు. ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం పారదర్శకంగా నిర్వహించిన సర్వే ఫలితాలే తన భూమికి ఉన్న చట్టబద్ధతకు నిదర్శనమని లింగమూర్తి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బూత్కూరి రాజమల్లు, కవ్వంపల్లి శ్రీనివాస్, ముంజంపల్లి మల్లేష్, ముంజంపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థ ప్రయోజనాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం



- ఎండాకాలంలో నిర్మాణం చేస్తే వాన కాలంలో కూలిపోయే ప్రాజెక్టులు బిఆర్ఎస్ కట్టినవి..
- రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హయాంలోనివే..
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు.

పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ /జూలై 07/ అక్షరం న్యూస్ –:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. గత నాలుగు రోజులుగా బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, ప్రాజెక్టులపై రైతులకు ప్రజలకు విష ప్రచారాన్ని చేరవేస్తున్నారని అవి ఎవరి ప్రయోజనాల కోసం చేస్తున్నారో ప్రజలకు, రైతులకు తెలుసని అన్నారు. రైతన్ననికి అవసరమైన నీరు అందించేందుకు పైపుల ద్వారా ఎత్తిపోసే అవసరం లేకుండానే తుమ్మడి హెట్టిని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తూమ్మిడి ఎట్టి నుండి ఎల్లంపల్లి కి నీరును తీసుకువచ్చే విధంగా రూపకల్పన చేపట్టారని తెలిపారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక లక్ష కోట్ల రూపాయలతో ప్రజా ధనాన్ని వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వారి కుటుంబ ప్రయోజనాల కోసం నిర్మాణం చేపట్టారని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా నీళ్లను కింది నుండి పైకి ఎత్తిపోసే ప్రాజెక్ట్ కెసిఆర్ ఇంజనీర్ అవతారం ఎత్తి నిర్మించారని ఆ ప్రాజెక్టు నాలుగు నుండి ఐదు సంవత్సరాల కాలంలో ఒక సంవత్సరానికి 180 టీఎంసీల చొప్పున నీళ్ళు ఎత్తి పోసారని అబదపు మాటలు చెప్పి పబ్బం గడిపారు. అలా అయితే ఐదు సంవత్సరాల కాలంలో 900 టీఎంసీల నీరును పోయాల్సి ఉండగా 74.5 టిఎంసిల నీళ్లను మూడు ప్రాంతాలు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లిఫ్ట్ ల ద్వారా ఎల్లంపల్లికి పంపిణీ చేసి ఎల్లంపల్లి లో ఉన్న 40 టీఎంసీల నీరును కలుపుకొని కేవలం 114 టీఎంసీల నీళ్లను ఐదు సంవత్సరాలలో ఎత్తిపోసారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ మానస పుత్రిక అని, ప్రపంచంలో ఎనిమిదో వింత అని సొంత బస్సులలో రైతులను, ప్రజలను తరలించి టూరిజం ప్రాజెక్టుగా చూపించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఎస్సారెస్పీ ఎల్లంపల్లి వరద కాలువల ద్వారా ఈ రాష్ట్ర రైతాంగానికి కాళేశ్వరం తో సంబంధం లేకుండా గతంలో ఎన్నడు లేని విధంగా 83 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతంగం పండించేందుకు నీరును అందించడం జరిగిందన్నారు. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఉన్న సమయంలో 200 కోట్లతో వరద కాలువలకు శంకుస్థాపన చేపట్టారని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వరద కాలువలను పూర్తి చేసి ఎస్సారెస్పీ ద్వారా రెండు డ్యాములు నింపారని తెలిపారు. తుమ్మిడి ఎట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఐదున్నర కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు పెట్టి వరద కాలువల నిర్మాణం చేపట్టిందని 182 కిలోమీటర్ల పైన కాలువల నిర్మాణం పూర్తయిందని వివరించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు లేఖ ఇచ్చారని వివరించారు. మీ పాలనలో ఎండాకాలంలో ప్రాజెక్టులు మొదలుపెడితే వానకాలంలో కూలిపోయే పరిస్థితిలో నెలకొన్నాయని దానికి నిదర్శనమే కాళేశ్వరం ప్రాజెక్టు అని వివరించారు. హుస్సేమియా వాగులపై నిర్మాణం చేసిన చెక్ డ్యాముల సైతం కూలిపోయాయి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలను బయట పెడుతుంటే అప్పటి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ని అడ్డుకున్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీ వారిదని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పెద్దపల్లి, ధర్మారం, మంథని ప్రాంతాలకు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులన్ని నాగార్జునసాగర్, పులిచింతల, హుస్సేన్ సాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, మిడ్ మానేరు లోయర్ మానేరు ఏకశిలా, ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణమయ్యాయని ఇప్పటివరకు చెక్కుచెదరకుండా ఉన్నాయని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మా ప్రాంతాల నుండి నీళ్లు తీసుకుపోయి మీరు ఈ ప్రాంతంలో వాడుకున్నదీ నిజం కాదా అని ప్రశ్నించారు. పెద్దపల్లి టేలెంట్ ప్రాంతం పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఎండిపోయిందని ఎద్దేవా చేశారు. అబద్దాలను ప్రజలకు చెప్పడం మానేసి అవసరమైన సలహాలు సూచనలు అందించాలే తప్ప మోసపు మాటలు చెప్పడం మానుకోవాలని అన్నారు. హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతం సశ్యామలమవుతుందని అబద్ధపు మాటలు చెప్పారే తప్పా ఈ ప్రాంతానికి నీరు అందించిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు మరియు పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్లు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ నోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వే డుకలు.

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ బాటలో పున రంకితం అవుదాం.
- ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ.





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 7/అక్షరం న్యూస్: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం ఎంఆర్పిఎస్(మా దిగ రిజర్వేషన్ పోరాటసమితి) 32వ ఆవి ర్భావ దినోత్సవాన్ని, సంస్థ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంఆర్పిఎస్ కా మారెడ్డిజిల్లాఇన్చార్జ్ మంథని సామేల్ మా దిగ, రాష్ట్ర సీనియర్ నాయకుడు కంతి ప ద్మారావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు.అనంతరం మందకృష్ణ మా దిగ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ క ట్ చేసి పరస్పరం మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద చిన్నారుల గుండె సమస్యలనుప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఉ ద్యమాల ద్వారాపరిష్కార మార్గాలను చూ పిన ప్రజా నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. సమాజంలోని బలహీ న వర్గాల హక్కుల కోసం, నిరంతరం పోరా డుతున్న నాయకుడిగా ఆయన సేవలను గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ శ్రేణులతో పా టు అన్నివిభాగాల శ్రేణులుమందకృష మా దిగఉద్యమ పిలుపులో పునరంకితం కావా లని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి ల్లా ఇంఛార్జిమంథని సామ్యేల్ మాదిగ,ము ఖ్య అతిథిగా హాజరు కాగా, రాష్ట్ర సీనియ ర్ నాయకులుకంతిపద్మారావుమాదిగ,మం డల అధ్యక్షుడు శివానందంమాదిగ, మావు రం శ్రీకాంత్ శేఖర్, భూమేష్, పోచయ్య, గం గారాం, రాజు, కాశీరాం, పెంటయ్య, సాయి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట పశువైద్యశాలలో ఇన్‌చార్జి విధానంతో పశుపోషకులకు తప్పని ఇబ్బందులు



ఉదయం 11 గంటలు దాటినా అందుబాటులో లేని డాక్టర్, సిబ్బంది.

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూలై 7 / అక్షరం న్యూస్ –:అశ్వారావుపేట ప్రభుత్వ పశువైద్యశాలలో విధి సమయాల్లో డాక్టర్, కార్యాలయ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పశుపోషకులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంగళవారం ఉదయం 11 గంటలు దాటినా పశు వైద్యాధికారి గది, కార్యాలయంలో సంబంధిత సిబ్బంది కనిపించకపోవడంతో చికిత్స కోసం వచ్చిన వారు నిరాశతో వెనుదిరిగిన పరిస్థితి నెలకొంది.నారాయణపురం డాక్టర్‌కు అశ్వారావుపేట అదనపు బాధ్యతలుఅశ్వారావుపేట ప్రభుత్వ పశువైద్యశాలకు శాశ్వత వెటర్నరీ వైద్యాధికారి లేకపోవడంతో నారాయణపురం ప్రభుత్వ పశువైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జి. వినయ్‌కు అదనంగా అశ్వారావుపేట ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో రెండు పశు వైద్యశాలల మధ్య విధులు నిర్వహించాల్సి వస్తుండటంతో అశ్వారావుపేటలో ప్రతిరోజూ వైద్య సేవలు అందడం లేదని పశుపోషకులు పేర్కొంటున్నారు.డాక్టర్ లేని సమయంలోనూ అందుబాటులో లేని కార్యాలయ సిబ్బందిడాక్టర్ అందుబాటులో లేని సమయంలో కార్యాలయ సిబ్బంది ప్రజలకు అవసరమైన సేవలు అందించాల్సి ఉన్నప్పటికీ, విధి సమయాల్లో వారు కూడా అందుబాటులో ఉండడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సరైన సమాచారం కూడా అందడం లేదని వాపోతున్నారు.


గంటల తరబడి నిరీక్షిస్తున్న పశుపోషకులుఅనారోగ్యానికి గురైన పశువులను చికిత్స కోసం తీసుకొచ్చిన రైతులు, పశుపోషకులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. కొన్నిసార్లు చికిత్స అందక నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర ప్రాంతాల పశువైద్యశాలలే దిక్కుస్థానికంగా వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో ఇతర ప్రాంతాల పశువైద్యశాలలకు వెళ్లాల్సి వస్తోందని పశుపోషకులు తెలిపారు. దీంతో సమయం, రవాణా ఖర్చు పెరగడంతో పాటు పశువులకు సకాలంలో చికిత్స అందడం లేదని పేర్కొన్నారు.ఇన్‌చార్జి విధానంపై పెరుగుతున్న అసంతృప్తిఒకే వైద్యుడికి రెండు పశు వైద్యశాలల బాధ్యతలు అప్పగించడం వల్ల అశ్వారావుపేటకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని పశుపోషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ విధానాన్ని పునఃసమీక్షించి స్థానికంగా శాశ్వత వైద్యుడిని నియమించాలని కోరుతున్నారు.

అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి

అశ్వారావుపేట ప్రభుత్వ పశువైద్యశాలలో విధి



సమయాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు శాశ్వత వెటర్నరీ వైద్యాధికారిని నియమించాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పశుపోషకులు, రైతులు జిల్లా పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.





## వ్యవసాయ బావిలో మహిళ మృతదేహం

• వంగరలో కలకలం



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై7/అక్షరం న్యూస్:–

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో మహిళ మృతదేహం కనిపించిందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే వంగర ఎస్సై దివ్య సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బావి నుంచి వెలికితీయించారు.ప్రాథమిక విచారణ అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసుల విచారణలో మృతురాలు సైదాపూర్ మండలం గుజ్జులపల్లి గ్రామానికి చెందిన మహిళగా గుర్తించారు. ఆమె కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మహిళ ప్రమాదవశాత్తూ బావిలో పడిందా? లేక మరేదైనా కారణం ఉందా? అనే అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## గాంధీనగర్ వాసికి డాక్టరేట్

• గ్రామీణ యువతి ఘన విజయం




అత్యాధునిక సమాచార ప్రసార రంగంలో డాక్టరేట్ సాధించిన సౌజన్య..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై7/అక్షరం న్యూస్:–

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి సౌజన్య అత్యాధునిక ఆరవ తరం సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానంపై పరిశోధన చేసిపశ్చిమబెంగాల్లోని ఖరగ్‌పూర్ భారతీయ సాంకేతిక విద్యాసంస్థ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. సమాచార ప్రసార వ్యవస్థల్లో అతివిస్తృత తరంగాల ఆధారిత అతి భారీ బహుళ యాంటెన్నా వ్యవస్థలలో సమాచార మార్గ నిర్ధారణకు సంబంధించిన అత్యాధునిక అంశంపై ఆమె పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధనను ప్రొఫెసర్ దెబరతి సెన్ పర్యవేక్షణలో ఖరగ్‌పూర్ భారతీయ సాంకేతిక విద్యాసంస్థలోని జి.ఎస్. సన్యాల్ దూరసంప్రేషణ అధ్యయన విభాగంలో నిర్వహించారు.సౌజన్య తన బి.టెక్ విద్యను జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురంలో పూర్తి చేశారు. అనంతరం హర్యానా భారతీయ సాంకేతిక విద్యాసంస్థలో ఎం.టెక్ పూర్తి చేసి సమాచార ప్రసార సాంకేతిక రంగంలో పరిశోధనలు కొనసాగించి డాక్టరేట్‌ను విజయవంతంగా సాధించారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతి ప్రపంచ ప్రాధాన్యం కలిగిన అత్యాధునిక సమాచార ప్రసార సాంకేతిక రంగంలో పరిశోధన చేసి డాక్టరేట్ పొందడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత విజయాలు సాధించి దేశానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

## ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై –07(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రం తో పాటు అవునూర్ గ్రామం లోని ఎరువులు, విత్తనాల దుకాణాలను ముస్తాబాద్ మండల ఎస్ ఐ జ్యోతి అకస్మికంగా తనిఖీచేశారునకిలీ విత్తనాలను అమ్మే వారిపై చట్టపరమైన చర్య లు తీసుకుంటామని ఎస్ ఐ జ్యోతి హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ షాపుల్లోని విత్తనాలు, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని సూచించారు. ఈ–పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని, నకిలీ విత్తనాలను విక్రయించి రైతులను మోసగించే వారిని ఉపేక్షించేదిలేదని పేర్కొన్నారు. దుకాణాల ఎదుట ధరల పట్టికను, ఎరువుల నిల్వలు సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు




# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



• ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు .

• 261 మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 07 / : ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన ఆలేరు నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న మొత్తం 261 మంది లబ్దిదారులకు ఆర్థిక సహాయం చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోం దని పేర్కొన్నారు. అత్యంత క్లిష్ట సమయంలో అందు తున్న ఈ ఆర్థిక సహాయం అనేక కుటుంబాలకు గొప్ప



ఊరటనిస్తోందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధి దారునికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా చేరేలా తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

మధ్యవర్తులను నమ్మొద్దు.. ఒక్క రూపాయి ఇవ్వొద్దు!

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ సంక్షేమ పథకం లోనూ ఒక్క రూపాయి కూడా ఎవరికీ లంచం ఇవ్వా ల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నమ్మవద్దు. మధ్యవర్తుల బారిన పడి మోసపోవద్దు. అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా అందేలా ప్రభుత్వం కట్టుబడి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హుడికి చేరవేయడమే తను బాధ్య తగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ వాణి భరద్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారా యణ. యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్లు, ముక్కెర్ల మల్లేష్, బూడిద మధు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్య కర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**● ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కాసుల నరేష్ .**



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్ / యాదగిరిగుట్ట / జూలై 07 / : మంగళవారం రోజు ఈ నెల 10న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యా సంస్థల బంద్‌ను విద్యార్థులు, యువజనులు, తల్లిదండ్రులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు కాసుల నరేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం రోజురోజుకు నిర్లక్ష్యానికి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని,వేలాది ఖాళీ పోస్టులు ఉన్నప్పటికీ ప్రభుత్వం భర్తీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. దీంతో విద్యార్థుల చదువుకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, తాగునీరు,మరుగుదొడ్లు, తరగతిగదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు వంటి సౌకర్యాలు అనేక చోట్ల సరిగా లేవని పేర్కొన్నారు పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులపై ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల భారం రోజురోజుకూ పెరుగుతోందని, ప్రభుత్వం ఫీజులను నియంత్రించి అందరికీ నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో విడుదల చేయాలని,ప్రభుత్వ హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. విద్య హక్కును పరిరక్షించేందుకు ప్రజా సంఘాలు చేపట్టిన ఈ బంద్‌కు విద్యార్థులు, యువజనులు, ప్రజాసంఘాల నాయకులు,ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు...

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**●ఎస్టీ లకు ఉచిత ప్రవేశాలు.**

**● భువనగిరి కో- ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్.**




యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 07 / : మంగళవారం రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరిధిలోని భువనగిరి శ్రీ లక్ష్మీ నర్సింహ్మస్వామి డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరంలో బీఎ, బీకమ్, మరియు బీఎస్సీ కోర్సులలో అడ్మిషన్లు పొందుటకు ఆగస్టు నెల 7వ తేదీ వరకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి స్టడీ సెంటర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సైన్స్ ప్రాక్టికల్స్ స్టడీ సెంటర్ లోనే నిర్వహిస్తారని ఆయన అన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ విద్యాభ్యాసం, అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను పొందుటకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో ఉద్యోగం చేస్తూ, చదువును మధ్యలో ఆపేసిన వారు, గృహిణులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఈ విద్యా సంవత్సరం నుండి ఎస్టీలకు (గిరిజనులకు) ఉచితంగా డిగ్రీ ప్రవేశ సౌకర్యం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని ఎస్టీ లు వినియోగించుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కొరకు ఈ యూనివర్సిటీ డిగ్రీ సర్టిఫికెట్, ఇతర యూనివర్సిటీల డిగ్రీ సర్టిఫికెట్ లతో సమానమని ఆయన అన్నారు. అలాగే డిగ్రీ చదువుతున్న సెకండ్ ఇయర్ మరియు థర్డ్ ఇయర్ విద్యార్థినీ విద్యార్థులు వారి యొక్క ట్యూషన్ ఫీజు చెల్లించడానికి కూడా ఆగస్టు 7 వ తేదీ వరకు చివరి అవకాశం ఉందని, మరింత సమాచారం కొరకు స్టడీ సెంటర్ జాక్ట్ బొజ్జ బాలయ్య, సెల్ '90005 90545' ను సంప్రదించాలని ఆయన తెలిపారు...

## కొత్తపల్లి లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 7/అక్షకం న్యూస్:-

హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి. కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేల్పుల ప్రశాంత్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన మాదిగల హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ ఎన్నో ఏళ్లుగా నిరంతర ఉద్యమం చేస్తోందన్నారు. ఉద్యమ ఆశయాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమాజ అభ్యున్నతికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి కరుణాకర్, శిఖ బాబు, మేకల సది, ఐలపాక స్వామి, తాడూరి సన్నీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల కళాశాలలో అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 7/అక్షరం న్యూస్:కామారెడ్డి జిల్లాలోని లింగంపేట్ మై నారిటీ జూనియర్ కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలోటీచింగ్ స్టాఫ్ ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు జే ఎల్ - బోటనీ పోస్టుకు బి. ఎడ్ ( సంబంధిత మెథడాలజీ ), పీజీ అర్హ త ( అనుభవం) గల అభ్యర్థుల నుండి దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లులింగంపేట్ మై నారిటీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ మధుసూదన్ రావు మంగళవారం ఒక ప్రక టనలోతెలిపారు. అర్హతగలఅభ్యర్థులు లిం గంపేట్ మైనారిటీకళాశాలలో రెజ్యూమ్ తో పాటుతగినధ్రువపత్రాలతో ఈ నెల10వ తే దీ వరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా కో రారు.

# ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేస్తున్న బిజేపి






**●రాముడి హుండీకే శఠగోపం.**

**● పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ.**

**● యువతతోనే సమాజ మార్పు.**

**●సిపిఐ శిక్షణా తరగతుల్లో జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ.**

భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం / జూలై 7 / అక్షరం న్యూస్ -: భారతీయ జనతాపార్టీ రాజకీయ పార్టీలను విభజించి లబ్ధి పొందే ప్రయత్నంలో ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ ఆరోపించారు. 2004 ఎన్నికల్లో 300 సీట్ల కోసంప్రయత్నం చేసి భంగపడ్డ బిజేపి దేశంలోని రాజీయ పార్టీలను చీల్చి ప్రజాభిప్రాయాన్ని ప్రక్కనపెట్టి పార్లమెంట్లో ఆదిపత్యాన్ని పెంచుకునేందుకు యంపర్లాడుతోందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కౌన్సిల్ సభ్యుల స్థాయి రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు మంగళవారం భద్రాచలంలో ప్రారంభమయ్యాయి. ఈ తరగతులకు ముందు పార్టీ పతాకాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ఆవిష్కరించారు. శిక్షణా తరగతులను ప్రారంభించిన రామకృష్ణ, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో విపక్షాలను చీల్చే ప్రయత్నం చేస్తూ కాశాయం పార్టీ వికృత క్రీడకు తెరలేపిందన్నారు. బెంగాల్ లో బిజేపి వ్యవహరించిన తీరు ప్రజా స్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారిందన్నారు. ఒకప్రక్క సర్ పేరుతో ఓట్లను తొలగిస్తూ మరో ప్రక్క రాజకీయ పార్టీలను ముక్కలు చేస్తుందని రామకృష్ణ ఆరోపించారు. బిజేపి అధికారంలోనికి రావడానికి కారణమైన రామానామాకే చివరకు శఠగోపంపెట్టే పరిస్థితి తీసుకొస్తోందన్నారు. అయోధ్య రామాలయంలో సుమారు రూ.1400 కోట్లను బిజేపి అనుబంధ సంస్థలైన విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ దారిమళ్లించాయని, దీనిపై మోడి సమాధానం చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా రూ.3624 కోట్ల విరాళాలు వచ్చాయని చెబుతున్న మత సంస్థలు దారితప్పిన నిధులపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని రామకృష్ణ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాల నిధుల కైంకర్యంతో బిజేపి భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. దీనిపై బిజేపి మిత్రపక్షాలు స్పందించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. బంగారు, వెండి వర్తకులు చెబుతున్నట్లుగా టన్నుల కొద్ది వచ్చిన బంగారం, వెండి పై విచారణ జరపాలన్నారు. బిజేపి నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశమని అసంబద్ధ ప్రచారాన్ని ముందుకు తెచ్చిందని ఇది సరికాదన్నారు.

ఒకప్రక్క దేశంలో ఆర్థికం అంతరాలు పెరుగుతున్నాయని. రూ.55 లక్షల కోట్ల అప్పు 2014లో ఉంటే, ఇప్పుడు అది రూ.230 లక్షల కోట్లకు పెరిగిందని, రూపాయి విలువ డాలర్తో పోలిస్తే కనిష్ట స్థాయికి చేరిందన్నారు. మోడి అధికారంలోకి వచ్చేనాడు ఒక డాలరుకు రూ.58 రూపాయలు ఉన్న పరిస్తితి నుండి ఇప్పుడు రూ.95కి పడిపోయిందని ఆయన చెప్పారు. 12 కోట్ల జనాభా కలిగిన జపాన్తో పోల్చుకోవడం సరికాదన్నారు. స్వారూప్యత కలిగిన చైనాతో సరిపోల్చుకున్నప్పుడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ 3.9 ట్రిలియన్ డాలర్లుగా ఉండగా, చైనాది 19 ట్రిలియన్ డాలర్లు గా ఉందని, దీనికి బిజేపి సమాధానం చెప్పాలన్నారు.

బిజేపి ఈ 12 ఏళ్ల కాలంలో ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదని, ధరలు, నిరుద్యోగం నానాటికీ పెరిగిపోతున్నాయని , తెస్తానని చప్పిన బ్లాక్ మని తీసుకురాలేదని, దేశంలోని అవినీతిని అరికడతానని అధికారంలోనికి వచ్చిన మోడి ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. బిజేపి ఇప్పుడు ఒక వివత్కర స్థితిని ఎదుర్కొంటూ అసత్య ప్రచారంతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు.

మార్పు తథ్యం : ప్రపంచ వ్యాప్తంగా ప్రజల అవసరాలను గుర్తించి పాలన చేయని వారిని గద్దె దింపుతున్నారని, ఇందులో యువత ప్రధాన పాత్రపోషిస్తోందని రామకృష్ణ అన్నారు. ప్రస్తుత తరం మార్పు కోరుకుంటోందని తెలిపారు. ఇటీవల దేశంలో కాక్రోచ్ జనతా పార్టీకి వచ్చిన స్పందన తమిళనాడులో టివికే గెలుపు ఇవన్నీ మార్పులను సూచిస్తున్నాయన్నారు.

కొత్తగూడెంలో ఒక సానుకూల పరిణామం తొలి మేయర్ గెలిచేందుకు కారణమైందని, అలాంటి పరిస్థితులే దేశంలో పునరావృతం కానున్నాయన్నారు. పెరిగిన నిరుద్యోగం , అవినీతి ఆర్థిక అంతరాలు రానున్న కాలంలో మార్పుకు దారితీస్తాయని ఆయన తెలిపారు. నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్లో లో వచ్చిన పరిణామాలు భారత్లో కూడా రానున్నాయన్నారు. యువత విద్యార్థులను ఆకర్షించడం ద్వారా ముందుకు సాగాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.

బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ : పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని రామకృష్ణదతెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలు చేసేందుకు ఆగస్టు 6 తేది నుండి 15 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామగ్రామాన పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న ప్రస్తుతం బిజేపి ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ చలో డిల్లీ పిలుపునిచ్చామని ఆయన తెలిపారు.

తొలిరోజు శిక్షణ తరగతుల్లో మార్క్సిజం సమకాలీన సమాజంలో దాని ప్రాధాన్యత అనే అంశాన్ని ప్రొ యుగల్ రాయల్, తీవ్ర ఆర్థిక సంక్షోబంలో భారదేశం అనే అంశాన్ని బివి మోహన్ రెడ్డి బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, జమ్ముల జితేందర్ రెడ్డి, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎర్రా బాబు, నరాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్కే జానీమియా, మున్నా లక్ష్మీ కుమారి,

ఏపూరి లతాదేవి, గోవిందరావు, ఎస్టి సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర, కర్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలు

**●ముల్కనూర్‌లో జెండావిష్కరణ మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు..**

**● ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి మాట్ల వెంకటస్వామి..**

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 7/అక్షరం న్యూస్:-

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం రాజీలేని ఉద్యమాన్ని కొనసాగించి చారిత్రాత్మక విజయాన్ని సాధించిన ఉద్యమం ఎమ్మార్పీఎస్ అని పేర్కొన్నారు.



అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణలో, సామాజిక న్యాయం సాధనలో మందకృష్ణ మాదిగ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగలతో ప్రారంభమైనప్పటికీ సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాటాలు సాగించిందన్నారు. ఆరోగ్యశ్రీ, వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు మహిళల రక్షణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం వంటి పలు ప్రజా సమస్యలపై ఉద్యమించి ఫలితాలు సాధించిందని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఉన్నత విద్య, పోటీ పరీక్షలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని యువత ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పార్నందుల సురేష్, దాసు ప్రవీణ్, మాజీ సర్పంచ్ కండె రమేష్, గిన్నారపు కుమారస్వామి, కండె సుధాకర్, కండె సంజీవ్, కడారి బాబు, నాగిండ్ల చందర్, కడారి శ్రీనివాస్, మాడుగుల ప్రభుదాస్, నాగిండ్ల శ్రీకాంత్, వేల్పుల ప్రశాంత్, శిఖ సురేష్, అయ్యప్ప స్వామి, సాధురి ఆంజనేయులు, సాధురి వెంకటేశ్వర్లు, నడిగోటి నరేష్, పులి కరుణాకర్, శిఖ బాబు, నాగరాజు, ఎడ్ల రవీందర్ తదితర నాయకులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు కనీస సౌకర్యాలు కరువు





- ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన టీడీపీ నేతలు.
- పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్.

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 7/ అక్షరం న్యూస్ –:

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం మందమర్రి పట్టణంలోని స్థానిక రెండో జోన్ లో గల ప్రభుత్వ పాఠశాలను టీడీపీ నేతలు సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థుల కనీస అవసరాల కోసం త్రాగునీరు పరిశుభ్రపు మరుగుదొడ్ల కోసం మరియు మధ్యాహ్న భోజనంలో మెనూ ఆహార నియమావళినీ ప్రధానోపాధ్యాయురాలును అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 3400 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అరకొర వసతులతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరి మనబడి కాంట్రాక్టర్లకు బిల్లులు రాక స్కూల్ బిల్డింగులు అర్ధాంతరంగానే ఆపివేయడం చాలా దారుణం అని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కనీస వసతుల మీద దృష్టి పెట్టకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు రక్షిత మంచినీరు కూడా అందుబాటులో లేవన్నారు. బాల బాలికలకు వేరువేరుగా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల మానసిక ఉల్లాసం కోసం స్కూల్లో ఆట మైదానం ఉండేలా చూడాలని ప్రైవేట్ స్కూల్లో చదువుతున్న పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు వస్తామనే విధంగా స్కూళ్లను తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నేడు పిల్లలకు అన్నంతో పాటు సాంబారు మాత్రమే వడ్డించడం దారుణమన్నారు. మంచిర్యాల జిల్లా విద్యాధికారి ప్రభుత్వ పాఠశాలను తనిఖీలు చేసి మెరుగైన సదుపాయాలు కల్పించాలని అన్నారు. లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ నుండి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు ఎండి షరీఫా, మందమరి పట్టణ అధ్యక్షురాలు జూపాక సంధ్య, మండల అధ్యక్షురాలు భూనేని సుగుణ, ఉపాధ్యక్షులు ఉడ్నాల సత్యనారాయణ, నాయకులు పారుపల్లి శ్రీను, యువత నాయకులు చోటు, ప్రశాంత్, అహల్య, రమాదేవి, సన, పుష్ప కావ్య లు పాల్గొన్నారు.

## క్యూబా రిపబ్లిక్ రాయబారిని కలిసిన ఎంపీ వంశీ కృష్ణ



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 7/ అక్షరం న్యూస్ –:

పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ గౌరవనీయులైన పార్లమెంటు సభ్యులు వంశీ కృష్ణ గడ్డం మంగళవారం న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసంలో క్యూబా రిపబ్లిక్ రాయబారి జువాన్ కార్లోస్ మార్సాన్ అగైలెరాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్యూబాలోని ప్రస్తుత పరిస్థితులు, అలాగే భారతదేశం--క్యూబా దేశాల మధ్య కొనసాగుతున్న ద్వైపాక్షిక సంబంధాలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహ సంబంధాలను మరింత విస్తరించడం, ప్రజల మధ్య పరస్పర సంబంధాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా జి. వంశీ కృష్ణ గడ్డం భారతదేశం--క్యూబా మధ్య ఉన్న చారిత్రాత్మక, సుదీర్ఘ స్నేహబంధాన్ని స్మరించుకున్నారు. ముఖ్యంగా భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, క్యూబా మాజీ అధ్యక్షుడు ఫిడెల్ కాస్ట్రో ల మధ్య నెలకొన్న స్నేహపూర్వక సంబంధాలు ఇరు దేశాల ద్వైపాక్షిక సహకారానికి బలమైన పునాది వేశాయని పేర్కొన్నారు.

## అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపడతాం

- ముని్సపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 7/ అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ఇటీవల పైపు లైన్ మరమ్మత్తులతో అప్రోచ్ రోడ్డు గుంతలు పడి ప్రమాదకరంగా మారినందున మార్కెట్ వాసులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి కి తెలియచేయగా వారు మంత్రి వివేక్ వెంకటస్వామికి, మున్సిపల్ కమిషనర్ రాజలింగు దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఆదేశాలతో మంగళవారం కమిషనర్ మరియు మున్సిపల్ ఇంజినీర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టి అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపడతామని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు.

## ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని బీఎస్పీ వినతి

- ఫామ్ హౌస్ కు యాక్ట్ వర్తించదా?
- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 7/అక్షరం న్యూస్ –:

మందమర్రి శివారు మున్సిపాలిటీ పరిధిలోని సీలింగ్ పట్టా భూమి సర్వేనెంబర్ 347/2, మూడు ఎకరాల 20 గుంటల ఫామ్ హౌస్ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా 1/70 యాక్ట్ అమల్లో ఉన్నప్పటికీ నిర్మాణం జరుగుతుందనీ ఈ భూమిని స్వాధీనం చేసుకుని కోవాలని కోరుతూ మంగళవారం మండల తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ కు బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో మెమొరాండం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ యజమాని బూనేని రాజు తండ్రి భూమయ్య అట్టి భూమిని ఇతర కమ్యూనిటీ వ్యక్తికి విక్రయించాడని ఆ వ్యక్తి ఆ భూమిలో ఫామ్ హౌస్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. సీలింగ్ పట్టను రద్దుచేసి భూమిని స్వాధీన పరుచుకుని మందమర్రి పట్టణ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, ఉపాధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గోమాస బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 07: ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మంద కృష్ణ జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరూరి దయాకర్, జేరిపోతుల సుధాకర్, మచ్చ అబ్బయ్య, బైరపాక నర్సింగ రావు, దేవస్వామి, బిక్షపతి. షారోన్, రమేష్, నాగరాజు, శ్యామ్, చంద్రకళ, లక్ష్మి, విహెచ్ పి ఎస్ నాయకుడు తాళ్లపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వర్క్ షాప్ లో సమస్యలు తీర్చాలని ఏ.ఐ.టి.యూ.సి వినతి



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జూలై 7/ అక్షరం న్యూస్–:

ఏఐటీయూసీ సింగరే ణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఏరియా వర్క్ షాప్ లో మందమర్రి ఏరియాకు సంబంధించిన సమస్యలతో పాటువర్క్ షాప్ లో నిత్యం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు తీర్చాలని కోరుతూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేసారు. టెక్నీషియన్ల కొరత టూల్స్ మరియు మిషనరీ రిపేర్లు ప్లేడేలు మహిళా ఉద్యోగులకు సంబంధించిన వాష్రూమ్స్ రీనోవేషన్ చేయించాలన్నారు. ఇటీవల సంభవించిన గాలి దుమారంతో కరెంటు పోల్స్ విరిగి తీగలు తెగిపోయి తీవ్ర అంతరాయం కలిగి కాలనీలలో వీధిలైట్లు పోయి చీకటిమయం అవుతున్నందునస్ట్రీట్ లైట్లు వెంటనే కొనుగోలు చేసి ఏర్పాటు చేయాలనీ కోరారు. అలాగే సర్వీస్ కేబుల్స్ మార్చాలని తదితర సమస్యలపై పిట్ కార్యదర్శి శర్మ ఆధ్వర్యంలో ఏరియా నాయకులు టేకుమట్ల తిరుపతి, పెద్దపల్లి బానయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ములకలపల్లి వెంకటేశ్వర్లు,వర్క్ షాప్ డివైజియం సురేష్ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలో వర్క్ షాప్ సేఫ్టీ కమిటీ పిట్ కమిటీ సభ్యులు వర్క్ షాప్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## ఇనుప సామాను పట్టుకున్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 7/అక్షరం న్యూస్ –:

మందమర్రి సింగరేణికి సంబంధించిన రెండు టన్నుల విలువైన ఇనుప సామాగ్రిని మంగళవారం సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది పట్టుకొన్నారని ఏ.ఎస్. ఓ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యానగర్ లోని హనుమంత్ స్క్రాప్ దుకాణంలో సింగరేణి కి సంబంధించిన ఇనుప సామాను ఉన్నదని ఇంటెలిజెన్సీ కె శ్రీనివాసరావు కి నమ్మదగిన సమాచారం మేరకు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి జూనియర్ ఇన్స్పెక్టర్ బోయిని ఓదేలు ఐడి పార్టీ దాసరి మల్లేష్ సిబ్బందిని దుకాణంపై రైడింగ్ చేయమని ఆదేశాలు జారీ చేశారు. సెక్యూరిటీ సిబ్బంది వెళ్లి పట్టుకోగా టీఎస్ ఓయు డి 4242 నంబర్ గల వ్యానులో లోడు చేసుకొని తీసుకవెళ్లడానికి సిద్ధంగా ఉన్న వ్యానును సామానుతో సహా పట్టుకున్నామని తెలిపారు. దీనిలో సింగరేణి సంబంధించి ఇనుప సామాను 2,180 కేజీల సామాను ఉన్నదని దాని విలువ 43600 ఉంటుందని చెప్పారు. ఇనుప సామాన్లతో ఉన్న వ్యానును ఎస్ అండ్ పి సి ఆఫీస్ కు తరలించి పోలీస్ స్టేషన్ కి అప్పగించామని తెలియజేశారు.

## ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉదృతం చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 07: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా పోరాటాలను మరింత ఉదృతం చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి ప్రభుత్వం అనుసరిసు న్న విధానాలతో దేశంలో విపరీతంగా పేదరికం, నిరుద్యోగ సమస్య తలెత్తడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశనంటయాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల యువత నిరుద్యోగ సమ స్యను ఎదుర్కొంటుందని. ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉదృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, పొదల నాగరాజు, కడారి ఐలయ్య, శాగ యాదగిరి, లవకు మార్, ఇంజ వెంకటస్వామి, అంజయ్య ముక్కెర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం సబ్ స్టేషన్ లో బాధితుల ధర్నా



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 07 అక్షరం న్యూస్ :

రామగిరి మండలం రత్నాపూర్ సబ్ స్టేషన్ లో మంగళవారం బాధితులు ధర్నా నిర్వహించారు. గత నెల 30వ తేదీన మెట్టు రవి అనే గ్రామ హెల్పర్ విద్యుత్ స్థంబము పై నుంచి పడి కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. గ్రామ అసిస్టెంట్ లైన్ మెన్ తిప్పిరిశెట్టి రమేష్ వల్లనే ప్రమాదం జరిగిందని బాధితులు ఆరోపించారు. ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి ఆయనకు వత్తాసు పలుకుతున్నాడని బాధితులు ఆగ్రహం వెళ్లబుచ్చారు. తిప్పిరిశెట్టి రమేష్ ను వెంటనే అరెస్ట్ చేయాలనీ, ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు అందుబాటులో లేకపోవడంతో వారు వెనుదిరిగారు. మరోమారు సబ్ స్టేషన్ ముట్టడిస్తామని బాధితులు తెలిపారు.

## హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తత

### రెండు నౌకలపై ఇరాన్ మిస్సైల్ దాడి

టెహ్రాన్,జూలై7 హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసు కున్నాయి. హోర్ముజ్‌లో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ రెవల్యూషనరీ కార్ప్స్ గార్డ్స్ దాడులు చేసింది. రెండు నౌకలపై మిస్సైల్స్ ప్రయోగించింది. ఈ దాడుల్లో రెండు నౌకలు దెబ్బ తిన్నాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ విషయాన్ని అమెరికా అధికారులు మీడియాకు వెల్లడించారు. కాగా, మూడు వారాల క్రితం అమెరికా, ఇరాన్ దేశాలు మెమొరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్‌పై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం హోర్ముజ్ జలసంధిలో దాడులు ఆపేస్తామని ఇరాన్ ప్రకటించింది. రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం జరిగిన తర్వాత కూడా ఇరాన్ దాడులకు పాల్పడటంపై అమెరికా ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

## అయోధ్య చోరీలో కీలక ఆధారాలు సేకరణ

- కరెన్సీని జేబులు, బూట్లల్లో దాచుకుని తరలింపు
- 70సార్లు దొంగతనం..చూసీచూడనట్లుగా అధికారులు



అయోధ్య,జూలై7: అయోధ్య రామ మందిర విరాళాల చోరీ కేసులో కీలక ఆధారాలను సేకరించినట్లు సిట్ వెల్లడించింది. ఈ విషయంపై యూపీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఏప్రిల్ 27 నుంచి జూన్ 5 వరకు విరాళాల లెక్కింపు చేపట్టిన వ్యక్తుల్లో కొందరు డబ్బులు అపహరించినట్లు సీసీటీవీ దృశ్యాల్లో తేలిందని పేర్కొంది. ఈ 39 రోజుల్లో లెక్కించే సమయంలో కొంతమంది సిబ్బంది కరెన్సీ నోట్ల కట్టలను, చిల్లరను తమ దుస్తులు, జేబులు, బూట్లలో దాచిపెట్టినట్లు సీసీటీవీ రికార్డుల్లో కనిపించిందని తెలిపింది. డబ్బును సిబ్బంది దొంగలిస్తున్నట్లు చూసిన కొందరు అధికారులు కూడా వారిని ఆపడానికి ప్రయత్నించలేదని సిట్ పేర్కొంది. నిందితులు దాదాపు 70 సార్లు దొంగతనాలకు పాల్పడినట్లు అధికారులు వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా ట్రస్ట్ సభ్యులు, బ్యాంకు అధికారులు, భద్రతా సిబ్బంది, లెక్కింపు సిబ్బందిని విచారించామన్నారు. వారి వాంగ్మూలాల ప్రకారం ఏప్రిల్ 27కి ముందు కూడా విరాళాల చోరీ జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. పాత సీసీటీవీ ఫుటేజ్ అందుబాటులో లేకపోవడంతో ఈ విషయంలో ఆధారాలు సేకరించడం సవాలుగా మారిందన్నారు. మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు ఐదేళ్ల ఖాతాలను రీఆడిట్ చేస్తున్నామని.. బ్యాంకు రికార్డులు, విరాళాల పత్రాలు, ఆలయ నిర్మాణ వ్యయాలు, బంగారం, వెండి వస్తువులతో సహా అన్ని ఆర్థిక లావాదేవీల రికార్డులు పరిశీలిస్తున్నామని తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఆలయంలో భద్రతా తనిఖీలు, బయోమెట్రిక్ హాజరు, డిజిటల్ పరికరాలపై పరిమితులు, సీసీటీవీ పర్యవేక్షణ వంటి చర్యల్లో అనేక లోపాలు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ లోపాలను వినియోగించుకుని నిందితులు చోరీకి పాల్పడ్డారని తెలిపారు. విలువైన కానుకల నిర్వహణ, డాక్యుమెంటేషన్, తూకం వేయడం వంటి వాటిల్లోనూ పలు విధానపరమైన లోపాలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ కేసులో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణెశిష్ పాండే, రామశంకర్ మిశ్రాలకు ప్రమేయం ఉన్నట్లు నిర్ధరించారు. సీసీటీవీ దృశ్యాల్లో అవినాష్ శుక్లా, మనీష్ కుమార్ యాదవ్‌లు పలుమార్లు నగదు, నగలను అపహరిస్తున్నట్లు రికార్డ్ అయ్యిందని పేర్కొన్నారు.

## జోసఫ్ రావణ్‌ను ఎలా సమర్థిస్తారు ?

### జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు,జూలై7 జోసఫ్ రావణ్ వంటి వ్యక్తిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమర్థించడం దుర్మార్గమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విమర్శించారు. దేవుళ్లు, పీఠాధిపతులపై జోసఫ్ రావణ్ తీవ్ర వ్యాఖ్యలు చేసినా జగన్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. జోసఫ్ రావణ్‌ను ఎందుకు సమర్థిస్తున్నారని నిలదీశారు. దేవుడిని నమ్మడం, నమ్మకపోవడం వ్యక్తిగత విషయమని, కానీ ఎవరికీ మత విశ్వాసాలను అవమానించే హక్కు లేదన్నారు. జోసఫ్ రావణ్‌పై నమోదైన కేసులను న్యాయస్థానాలే తేల్చాలని, అలాంటి కేసులు పెట్టడం తప్పని ఎలా చెబుతారని జగన్‌ను ప్రశ్నించారు. జోసఫ్ రావణ్‌ను జగన్ సమర్థించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించిన కోటంరెడ్డి, వైసీపీ అధ్యక్షుడిగా జగన్.. భారతీయులకు, అన్ని మతాల ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, గతంలో వైఎస్ భారతిపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకున్న విషయాన్ని ప్రస్తావించిన ఆయన, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కూడా జోసఫ్ రావణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే కోటంరెడ్డి వివరించారు.

## డిఎస్పీ భీమ్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్

హైదరాబాద్,జూలై7 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్ట్ అయిన డీఎస్పీ భీమ్‌రెడ్డికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. భారీ ఎత్తున అక్రమాస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో ఏసీబీ అధికారులు ఆయన నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ తనిఖీల్లో ఏకంగా రూ. 300 కోట్లకు పైగా విలువైన అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. దీంతో ఆయన్ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, కోర్టు ముందు హాజరుపరిచారు. కేసు తీవ్రతను పరిశీలించిన న్యాయస్థానం భీమ్‌రెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చింది. కోర్టు ఆదేశాల అనంతరం పోలీసులు ఆయన్ను గట్టి భద్రత నడుమ చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## కాశ్మీర్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు

### దోడా జిల్లాలో ఆకస్మిక వరదలు..విరిగిపడ్డ కొండచరియచలు

శ్రీనగర్,జూలై7 భారీ వర్షాలు జమ్మూకశ్మీర్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. దోడా జిల్లాలో మంగళవారం ఆకస్మిక వరదలు సంభవించాయి. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద, బండరాళ్లు కొట్టుకురావడంతో తాత్రి పట్టణంలో పలువురి ఇళ్లు, దుకాణాలు, వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ప్రాణనష్టం ఏమీ జరగలేదని అధికారులు తెలిపారు. గత రెండు రోజులుగా దోడా, కిష్త్వార్ జిల్లాల్లో ఆకస్మిక వరదలు రావడం ఇది మూడోసారి. మంగళవారం సంభవించిన వరదలకు తాత్రి పట్టణంలో రోడ్డుపక్కన నిలిపిన అనేక వాహనాలు మట్టిలో కూరుకుపోగా, కొన్ని చీనాబ్ నదిలో కొట్టుకుపోయినట్లు స్థానికులు తెలిపారు. నష్టం ఎంత మేరకు జరిగిందనే విషయాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. వరదల కారణంగా దోడా-కిష్త్వార్ జాతీయ రహదారి తాత్రి వద్ద మూసుకుపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. రహదారిని పునరుద్ధరించే పనులను అధికారులు చేపట్టారు. వదంతులు నమ్మవద్దని, ప్రజలు అధికారిక సమాచారం కోసం కంట్రోల్ రూం లేదా జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని డిప్యూటీ కమిషనర్ కృష్ణన్ లాల్ సూచించారు.

# అయ్యప్ప ధర్మ ప్రచారమే లక్ష్యంగా అయ్యప్ప ధర్మప్రచార సభ అన్నపూర్ణ కాలని బ్రాంచ్ నిర్మాణం






- అయ్యప్ప స్వామి సేవలో మేముసైతం ముందుంటామని గురుస్వాముల ప్రకటన


జ్యోతినగర్, ఎన్టిపిసి 7 జులై : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

?అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ అన్నపూర్ణ కాలనీ నూతన బ్రాంచ్ కమిటీ సమావేశం సోమవారం రాత్రి అన్నపూర్ణ కాలనిలో వీరప్పన్ గురుస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఏ బి ఏ పి తెలంగాణ రాష్ట్ర వాలంటీర్ కామాండంట్ జనగామ తిరుపతి పాల్గొన్నారు ముందుగా



శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి హారతి తీర్థ ప్రసాదాల వితరణ చేసారు ఎంతో భక్తి శ్రద్దలతో స్వామి వారి శరణు ఘోష పలికారు. అనంతరం అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ అన్నపూర్ణ కాలని నూతన బ్రాంచ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . అయ్యప్ప స్వామి ధర్మ ప్రచాంరాన్ని, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈనూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు ఏ బి ఏ పి తెలంగాణ రాష్ట్ర వాలంటీర్ కామాండంట్ జనగామ తిరుపతి తెలిపారు. ?ఈసమావేశంలో సర్వసభ్యుల సమక్షంలో నూతన బ్రాంచ్ కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా వేదాంతం శేషు కుమార్ ( వీరప్పన్ గురు స్వామి ), ?ఉపాధ్యక్షులుగా బంధారపు ప్రవీణ్ కుమార్, ?కార్యదర్శిగా లోతుగెడ్డ వెంకట్ రావు గురుస్వామి, సంయుక్త ?కార్యదర్శిగా చేరాల శ్రీనివాస్ (దీక్షిత్ గురుస్వామి ), ?కోశాధికారిగా పూసల శ్రీనివాస్, వాలంటీర్ కెప్టెన్ గా రామటెంకి వెంకట సంతోష్, సెంట్రల్ ఎలక్టోరల్ సభ్యులుగా ముక్కెర సంతోష్ కుమార్, ?కార్యవర్గ సభ్యులుగా ఎలగందుల నవీన్, నిమ్మల సమ్మయ్య, కమలాపురం నాగరాజు, మొలుగూరి ప్రవీణ్ కుమార్, దేవనూరి రాజ్ కుమార్, ముస్కుల వెంకన్న, సుబ్రమణ్య రఘుపతి, అనసూయ మాత గార్లను ఏకగ్రీవంగా ప్రకటించారు. ?ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వేదాంతం శేషుకుమార్ గురుస్వామి మాట్లాడుతూ... అన్నపూర్ణ కాలనీ పరిధిలోనే కాకుండ పెదపల్లి జిల్లాలో అయ్యప్ప ధర్మ ప్రచారంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలు, భజనలు, మరియు పడి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి, మరియు ఏ బి ఏ పి ని జిల్లాలో మరింత బలపరచడానికి కమిటీ సభ్యులందరి సహకారంతో కృషి చేస్తామని పేర్కొన్నారు.

?ఈకార్యక్రమంలో అయ్యప్ప ప్రచార సభ ప్రతినిధులు మారీడు మురళి కృష్ణ గురుస్వామి, బోల్గం రవీందర్ గౌడ్ గురుస్వామితో పాటు స్థానిక స్వాములు , మరియు కాలనీ పెద్దలు మందల బక్కిరెడ్డి పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా నూతన బ్రాంచ్ కమిటీ సభ్యులచేత శ్రీఅయ్యప్ప స్వామి సాక్షిగా జనగామ తిరుపతి ప్రమాణ స్వీకారం చేపించి బాధ్యతలు అప్పచెప్పారు



# జనాభా పెరిగితే తట్టుకోగలమా ?



హైదరాబాద్,జూలై7.. ఎన్నికల ముందు నేతలు ఇచ్చే హామీలన్నీ ఓట్ల కోసం అని ప్రజలు గుర్తించనంత వరకు ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతూనే ఉంటుంది. అధికారంలోకి వచ్చాక సొంత ఎజెండాతో సాగుతారు. ఓట్ల కోసం తప్ప ప్రజలపై లేదా రాష్ట్రం, దేశంపై ప్రేమతో ఏ రాజకీయ నాయకుడు పనిచేయరని గుర్తించాలి. ఎపిలో చంద్రబాబు జనాభా విషయంలో చేస్తున్న విన్యాసం ఇదే. కేవలం మైనార్టీ ఓట్లను గంపగుత్తగా లాగేసేం దుకు అధికా జనాభా కావాలి, పిల్లను కనండి, డబ్బులు ఇస్తాను అంటున్నారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ ఉన్నవారికి తక్షణం 5వేల సాయం ప్రకటించారు. మరి లోకేశ్ ఒక్క పిల్లాడితోనే ఎందుకు సరిపుచ్చాడు. ఆయనకు ఈ నియమం వర్తించదా? చంద్రబాబు ఇంట్లోనే ఈ పద్దతి లేనప్పుడు రాష్ట్రానికి ఎందుకు అంటగట్టాలన్నది ప్రజలు ఆలోచన చేయాలి. ఇందులో ఏదో మతలబు లేకుండా చంద్రబాబు ప్రకటించరని గుర్తించాలి. ఇకపోతే ఎపిలో అనేక సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. సాయికృష్ణ అనే వ్యక్తిని పోలీసులు తీసుకుని వెళ్లి మాయం చేస్తే అతీగతీ లేదు. ఓ చిన్నారి తప్పిపోతే దిక్కులేదు. రేప్‌లు జరుగుంతుంటే అడిగేవారు లేరు. కేవలం అమరావతి ఒక్కటే ఇప్పుడు లక్ష్యంగా బాబు పాలన సాగిస్తున్నాడు. ఇప్పటికే 33 వేల ఎకరాలు సేకరించినా ఇంకా భూమి కావాలంటూ రైతులను వేధిస్తున్నారు. భూములు ఇచ్చిన వారికి సక్రమంగా ప్లాట్లు ఇచ్చి వారిని సంతోషంగా ఉంచడం లేదు. కేవలం రియల్ వ్యాపారం లక్ష్యంగా బాబు పాలన సాగుతోందని వైసిపి ఆరోపణలు చేస్తోంది. ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేస్తున్నారని జగన్ విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరచిన పాలకులు అధికారంలోకి రాగానే తమ సొంత ఎజెండా అమలు చేస్తుంటారు. ఇలా ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఎన్నో హామీలు ఇస్తారు. ఉద్యోగాలు, అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలు, అవినీతి నిర్మూలన వంటి అంశాలపై గొప్ప గొప్ప ప్రకటనలు చేస్తారు. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత వాటిలో చాలా హామీలు మరుగున పడిపోతాయి. అవినీతి అన్నది కేవలం ఉద్యోగులకే పరిమితం అయ్యింది. వారు లంచం తీసుకుంటే పట్టేస్తున్నారు. అలా పట్టుకుంటున్న వారి సంఖ్య ఒక్కశాతం కూడా ఉండదేమో. లంచం లేనిదే పని జరగడం లేదు. లంచాల కోసమే ఉద్యోగాలు ఇచ్చారేమో అనుకోవాలి. ఇకపోతే ఇప్పటికే దేశం అధిక జనాభాతో సతమతం అవుతోంది. ఉన్న జనాభాకు సరిపడా తిండిపెట్టలేక పోతున్నాం. కనీస వసతులు కల్పించలేకపోతున్నాం. విద్య,వైద్యం అందించలేకపోతున్నాం. దేశం అభివృద్ధి చెందాలంటే కనీస వసతులు కలగాలి. పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రజలు కూడా తమ హక్కులతో పాటు బాధ్యతలను విస్మరించకూడదు. ఒకవైపు జవాబుదారీ పాలన, మరోవైపు బాధ్యతగల పౌరసమాజం ఉంటేనే నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది. మనం ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే, పాలిస్తే నష్టపోయేది రాష్ట్రమే. నష్టం జరిగేది ప్రజలకే తప్ప పాలకులకు కాదు. భారతదేశం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఎదిగింది. 145 కోట్ల జనాభాతో సతమతమవుతోంది. యువశక్తి, సహజ వనరులు, మేథో సంపత్తి, సాంకేతిక నైపుణ్యం వంటి అనేక బలాలు మనకు ఉన్నా, అడుక్కు తిన్నట్లుగా ప్రజల జీవితాలు సాగుతున్నాయి. విద్య, ఆరోగ్యం, పారిశుద్ధం, పర్యావరణం వంటి విషయాల్లో వెనకబడి ఉన్నాం. అవినీతి ఊడలు దిగుతోంది. దీనికి కారణం కేవలం పాలకుల వైఫల్యమే కాదు, ప్రజల నిర్లక్ష్యం కూడా ఓ కారణంగా చూడాలి. మనకెందుకులే అనుకుంటే ఇలాగే సాగదీస్తారు. దేశాభివృద్ధి అంటే కేవలం ప్రభుత్వ పథకాలు, భారీ ప్రాజెక్టులు మాత్రమే కాదు. ప్రతి పౌరుడి బాధ్యతా యుతమైన పాత్ర పోషించాలి. ప్రజాస్వామ్య దేశంలో పౌరస్పృహ లేకపోతే పాలకులు మనలను

ఏమారుస్తారని గుర్తించాలి. ప్రజల సమస్యల కంటే రాజకీయ ప్రయోజనాలు, అధికారం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న తీరును చూస్తున్నాం. అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే తరహా పాలన సాగుతోంది. ఆదాయాలను మించి ఖర్చు చేస్తున్నారు. రాజకీయ నేతల జీత భత్యాలు తడిసి మోపెడు అవుతున్నాయి. సంపాదనే ధ్యేయంగా కొందరి పాలకుల ప్రధాన లక్ష్యంగా మారుతోంది. ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రజలే ఇస్తారు. కాబట్టి ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం పాలకుల విధి. ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యవహరించాలి. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయరాదు. కానీ నిత్యం జరుగుతున్నది దుర్వినియోగం తప్ప మరోటి కాదు. ప్రజల సమస్యలను వినడం, తెలుసుకోవడం, అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా చూడడం అన్నది జరగడం లేదు. పాలనలో జవాబుదారీతనం లేకుండా పోతోంది. ఎన్నికల రోజున బలవంతంగా ఓటు వేసి ఐదేళ్లు మౌనంగా ఉండటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇది మన కర్తవ్యాన్ని విస్మరించయడమే అవుతుంది. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ప్రభుత్వ పనితీరును పరి శీలించడం, తప్పులను ఎత్తి చూపడం, మంచి కార్యక్రమాలను ప్రోత్సహించడం ప్రతి పౌరుడు బాధ్యతగా గుర్తించాలి. అధిక జనాభాతో సతమతం అవుతున్న మనం కనీస సౌకర్యలు లేనప్పుడు జనాభాను పెంచాలన్న పిలుపును వ్యతిరేకించాలి. ఉన్న పౌరులకు ఎలాంటి సౌకర్యాలు ఇస్తున్నారో అడగాలి. గర్భిణీలకు కనీస డెలివరీ సరిపడా ఆస్పత్రులు, వసతులు లేవన్న విషయం పాలకులకు గుర్తు చేయాలి. జనాభా పెరుగుదల అనర్థ హేతవు తప్ప అభివృద్ధి కాదని గుర్తిస్తే మంచిది.

# టీమిండియా హెడ్‌కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్..!

### జింబాబ్వే టూర్‌కు హెడ్‌కోచ్ మార్పు

టీమిండియా టీ20 జట్టు త్వరలో జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. అక్కడ మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఇందుకోసం భారత సెలక్షన్ కమిటీ.. 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. అయితే ఈ టీమ్‌తో పాటు వెళ్లే కోచింగ్ స్టాఫ్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. జింబాబ్వే పర్యటనకు ప్రస్తుత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వెళ్లడం లేదట. గంభీర్ స్థానంలో టీమిండియా మాజీ క్రికెటర్, ప్రస్తుతం 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' చీఫ్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్ తాత్కాలిక హెడ్ కోచ్‌గా బాధ్యతలు వహించనున్నాడని సమాచారం. భారత క్రికెట్ జట్టు రాబోయే రోజుల్లో వరుస అంతర్జాతీయ సిరీస్‌లతో బిజీగా ఉండనుంది. ముఖ్యంగా వన్డే ప్రపంచకప్ 2027కు సన్నద్ధం అవడంలో భాగంగా.. ప్రణాళికలు రచిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో గంభీర్‌కు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. అతడితో పాటు ఇతర కోచింగ్ సిబ్బంది కూడా



జింబాబ్వే పర్యటనకు వెళ్లరని సమాచారం. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లాండ్‌లో పర్యటిస్తోంది. టీ20 సిరీస్ ఆడుతోంది. ఇది పూర్తయిన తర్వాత వన్డే సిరీస్ ఉంటుంది. ఈ నేపథ్యంలో గంభీర్‌కు విశ్రాంతినిస్తూ, పనిభారాన్ని తగ్గించేందుకు గానూ ఈ పర్యటన బాధ్యతలను లక్ష్మణ్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది. జింబాబ్వే పర్యటనతో పాటు ఈ ఏడాది సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జపాన్‌లో జరిగే ఏషియన్ గేమ్స్ 2026లో కూడా భారత జట్టుకు వీవీఎస్ లక్ష్మణ్ హెడ్‌కోచ్‌గా ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే ఏషియన్ గేమ్స్ సమయంలో భారత సీనియర్ జట్టు వెస్టిండీస్‌లో పర్యటిస్తుంది. రెండు సిరీస్‌లు ఒకేసారి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జులై 23, 25, 26 తేదీల్లో భారత్, జింబాబ్వే మధ్య మూడు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి.

జింబాబ్వే పర్యటనకు భారత టీ20 జట్టు ఇదే..

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, సూర్యాన్ష్ షెడ్గే, రింకూ సింగ్, హర్ష్ దూబే, వరుణ్ చక్రవర్తి, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్ శర్మ, మయాంక్ యాదవ్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్)

## కన్నీళ్లతో మైదానాన్ని వీడిన రొనాల్డో

### కెరీర్‌లో ఆఖరి ప్రపంచకప్ ఆడిన క్రిస్టియానో



రెఫరీ మ్యాచ్ ముగింపు విజిల్ వేయగానే స్పెయిన్ ఆటగాళ్లు పోర్చుగల్ ఆటగాళ్లు మైదానంలోనే కుప్పకూలిపోయారు. తన కెరీర్‌లో ఆఖరి ప్రపంచకప్ ఆడుతున్న 41 ఏళ్ల క్రిస్టియానో రొనాల్డో కన్నీళ్లతో మైదానాన్ని వీడటం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ఫుట్‌బాల్ అభిమానులను తీవ్రంగా కలిచివేసింది. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లోనే అత్యధిక గోల్స్ చేసిన రొనాల్డోకు, తన దేశానికి ప్రపంచకప్ అందించాలనే కల ఈ ఓటమితో శాశ్వతంగా ముగిసిపోయింది. 2006లో రొనాల్డో ప్రపంచకప్ అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి వరల్డ్ కప్‌లలో రొనాల్డో తనదైన మార్క్‌ను కనబరుస్తూ వస్తున్నాడు. రొనాల్డో తన సుదీర్ఘ కెరీర్‌లో మొత్తం 27 ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడి 11 గోల్స్ నమోదు చేశాడు. అతని కెరీర్‌కు తగినట్లుగానే, ప్రపంచకప్ చరిత్రలో అతను చేసిన ఏకైక నాకౌట్-స్టేజ్ గోల్ క్రొయేషియాపై నమోదైంది. ఆ గోల్ ద్వారానే రౌండ్ ఆఫ్ 32లో క్రొయేషియాను ఓడించి పోర్చుగల్ నాకౌట్ ఆశలను రొనాల్డో సజీవంగా ఉంచగలిగాడు. 21 ఏళ్ల వయసులో రొనాల్డో తన మొదటి ప్రపంచకప్ ఆడాడు. ఆ ఏడాది పోర్చుగల్ సెమీఫైనల్స్ వరకు దూసుకెళ్లింది. ఇదే రొనాల్డో కెరీర్‌లో అత్యుత్తమ ప్రపంచకప్ రన్. ఆ టోర్నీ క్వార్టర్ ఫైనల్లో ఇంగ్లాండ్‌తో జరిగిన పెనాల్టీ షూటౌట్‌లో రొనాల్డో అత్యంత ఒత్తిడి మధ్య విజయవంతమైన గోల్ కొట్టి పోర్చుగల్‌ను గెలిపించాడు. ఆ క్షణం పోర్చుగల్ ఫుట్‌బాల్ చరిత్రలో నిలిచిపోయింది. అయితే, ఆ తర్వాత అంతకంటే పెద్ద విజయాలను అందుకోలేకపోయాడు. 2026 ఎడిషన్‌లో 5 మ్యాచ్‌లలో 3 గోల్స్ చేసి రొనాల్డో వ్యక్తిగతంగా మెరుగైన ప్రదర్శనే చేశాడు. రౌండ్ ఆఫ్ 32లో క్రొయేషియాపై పోర్చుగల్ 2-1తో గెలిచిన మ్యాచ్‌లో రొనాల్డో తన కెరీర్‌లోనే మొట్టమొదటి ప్రపంచకప్ నాకౌట్ గోల్ సాధించాడు. దీని ద్వారా 41 సంవత్సరాల 147 రోజు వయసులో గోల్ చేసి, ప్రపంచకప్ నాకౌట్ చరిత్రలోనే 'అత్యంత వృద్ధ గోల్‌స్కోరర్'గా రికార్డు సృష్టించాడు. అలాగే ఆరు విభిన్న ప్రపంచకప్ టోర్నీలలో గోల్స్ చేసిన ప్రపంచంలోనే ఏకైక ఆటగాడిగా నిలిచాడు. ఫుట్‌బాల్ క్రీడలో దాదాపు అన్ని రకాల క్లబ్, వ్యక్తిగత ట్రోఫీలను గెలిచిన క్రిస్టియానో రొనాల్డోకు ప్రపంచకప్ ట్రోఫీని ముద్దాడలేకపోయాడనే అసంతృప్తి ఎప్పటికీ ఉంటుంది. ఆ వెలితితోనే అతను ప్రపంచకప్‌కు వీడ్కోలు పలికాడు. రొనాల్డో అంతర్జాతీయ కెరీర్‌లో చాలా కాలం పాటు పోర్చుగల్ జట్టు భారాన్ని తన భుజాలపైనే మోశాడు. అన్నీ తానై నడిపించాడు. అయితే, ఇటీవల కాలంలో పోర్చుగల్ జట్టులోకి కొత్త తరం ప్రతిభావంతులైన ఆటగాళ్లు రావడం కాస్త ఊరటనిచ్చే విషయం. అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సి- పోర్చుగల్ లెజెండ్ రొనాల్డో ఇద్దరూ సమకాలిన ఫుట్‌బాల్ యవనికపై ఒక శకాన్ని శాసించారు. అయితే, ప్రపంచకప్‌లో వీరిద్దరూ తలపడితే చూడాలని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ, అది ఒక్కసారి కూడా జరగకుండానే రొనాల్డో వరల్డ్ కప్ ప్రస్థానం ముగిసింది. దీంతో ఈ ఇద్దరి పోరును వరల్డ్ కప్ ఇక చూడలేమని చెప్పాలి. అంతేకాదు, ఈ ఇద్దరిని పోలుస్తూ చర్చ కూడా నడిచింది. నిజానికి ఈ టోర్నీలో మెస్సి, రొనాల్డో ముఖాముఖి తలపడే అవకాశం ఒకటి వచ్చింది. ఒకవేళ గ్రూప్ స్టేజ్‌లో పోర్చుగల్ కొలంబియా కంటే ముందంజలో ఉండి గ్రూప్ టాపర్‌గా నిలిచి ఉంటే, నాకౌట్లలో ఇరు జట్లు గెలుస్తూ వస్తే క్వార్టర్ ఫైనల్లో అర్జెంటీనా-పోర్చుగల్ తలపడేవి. ఉజ్బెకిస్తాన్‌పై విజయం తర్వాత రొనాల్డో కూడా దీనిపై స్పందించాడు.

# అసత్య ప్రచారాలకు ముగింపు పలకాలి

### మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

భారత టీ20 మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, తన పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ ఫేక్ స్టేట్‌మెంట్‌పై స్పందించాడు. ఆ వ్యాఖ్యలు తాను చేయలేదని, అలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని అభిమానులకు, నెటిజన్లకు విజ్ఞప్తి చేశాడు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతా ద్వారా ఒక ప్రకటన విడుదల చేశాడు. టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత సూర్యకుమార్‌ను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించి, అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను నియమించిన సంగతి తెలిసిందే. అంతేగాక ఇంగ్లండ్ పర్యటన, ఆసియన్ గేమ్స్ జట్లలో కూడా అతనికి చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో తనకు సరైన గౌరవం ఇవ్వలేదని, భవిష్యత్తుపై బీసీసీఐ నుంచి ఎలాంటి స్పష్టత రాలేదని సూర్యకుమార్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా ఓ తప్పుడు ప్రకటన సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చింది. ఈ వివాదంపై సూర్యకుమార్ స్పందిస్తూ.. "నా పేరుతో ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న ఒక



స్టేట్‌మెంట్‌ను నేను గమనించాను. నేను అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, వాటికి ఎలాంటి అధికారం ఇవ్వలేదని స్పష్టం చేయాలనుకుంటున్నాను. దయచేసి ధ్రువీకరించని సమాచారాన్ని నమ్మవద్దు, షేర్ చేయవద్దు" అని తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఈ వివాదానికి ముగింపు పలకాలని భావిస్తూ, టీమిండియాకు తన పూర్తి మద్దతును ప్రకటించాడు. "జట్టు విజయం పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. వారికి ఎల్లప్పుడూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మన కుర్రాళు అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నారని నాకు తెలుసు. వారికి నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది. నాపై తప్పుడు ఆరోపణల కంటే భారత క్రికెట్, నా సహచరులు, ఆటకు నేను ఇచ్చే మద్దతే బలంగా మాట్లాడుతుంది" అని సూర్యకుమార్ వివరించాడు. ఇదే సందర్భంగా 15 ఏళ్ల 99 రోజుల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించిన యువ కెరటం వైభవ్ సూర్యవంశీపై సూర్యకుమార్ ప్రత్యేక ప్రశంసలు కురిపించాడు. "వైభవ్, నువ్వు ఒక అద్భుతమైన ప్రయాణం ప్రారంభంలో ఉన్నావు. ప్రతి క్షణాన్ని ఆస్వాదించు, దేశం గర్వపడేలా చేయాలి" అని అతనికి శుభాకాంక్షలు తెలిపాడు.

## ఐసీసీ విమెన్స్ వరల్డ్ కప్ టీమ్‌లో ఆస్ట్రేలియా ప్లేయర్ల హవా

ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ లో సెవెన్త్ టైటిల్ గెలిచి సరికొత్త హిస్టరీ క్రియేట్ చేసిన ఆస్ట్రేలియా టీమ్ పవర్ ఐసీసీ అనౌన్స్ చేసిన 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్' లోనూ స్పష్టంగా కనిపించింది. లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్‌ను ఏడు వికెట్ల తేడాతో ఓడించి కప్ కొట్టిన ఆస్ట్రేలియా నుంచి ఏకంగా ఐదుగురు స్టార్ ప్లేయర్లు ఈ డ్రీమ్ టీమ్‌కు సెలెక్ట్ అయ్యారు. వీరితో పాటు ఇంగ్లాండ్, సౌత్ ఆఫ్రికా, ఇండియా, పాకిస్తాన్, ఐర్లాండ్, శ్రీలంక ప్లేయర్లకు కూడా ఈ స్టార్-స్టడెడ్ ఎలెవన్ లో ప్లేస్ దక్కింది. ఈ లేటెస్ట్ టీమ్‌కు ఆస్ట్రేలియాను అన్‌బీటెన్ ఛాంపియన్‌గా నిలిపిన సోఫీ మోలినీ కెప్టెన్‌గా సెలెక్ట్ కావడం విశేషం. ఇంగ్లాండ్ పవర్‌ఫుల్ ఓపెనర్ డానీ వ్యాట్-హాడ్జ్ ఈ వరల్డ్ కప్ లో ఏకంగా 302 రన్స్ స్కోర్ చేసి టాప్ రన్-స్కోరర్‌గా నిలిచింది. ఒకే ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ ఎడిషన్‌లో 300 రన్స్ మార్క్ దాటిన ఫస్ట్ బ్యాటర్‌గా హిస్టారికల్ రికార్డ్ క్రియేట్ చేసింది. మరోవైపు ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాటర్ బెత్ మూనీ 238 రన్స్ తో పాటు కీపింగ్ లో ఐదు క్యాచులు పట్టి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డును సొంతం చేసుకుంది. ఇంగ్లాండ్ కెప్టెన్ నాట్ స్కివర్ బ్రంట్ ఇంజరీ నుంచి కోలుకుని కేవలం నాలుగు మ్యాచుల్లోనే 113.50 మైండ్ బ్లోయింగ్ యావరేజ్‌తో 227 రన్స్ చేసి ఈ లిస్టులో చోటు సంపాదించింది. ఆస్ట్రేలియా ఆల్‌రౌండ్ లెజెండ్ ఎల్లీస్ పెర్రీ 198 రన్స్ తో పాటు ఫోర్ వికెట్లు తీసి తన కెరీర్ లో ఎయిత్ వరల్డ్ టైటిల్ అందుకుంది. ఈ టోర్నీలో ఐర్లాండ్ ఆల్‌రౌండర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 181 రన్స్, సిక్స్ వికెట్లతో అదిరిపోయే పర్ఫార్మెన్స్ ఇచ్చి అందరినీ ఇంప్రెస్ చేసింది. శ్రీలంక బ్యాటర్ నీలాక్షిక సిల్వా 74 బెస్ట్ యావరేజ్‌తో 148 రన్స్ చేసి టీమ్‌లో ప్లేస్ సంపాదించింది.

# భారత్‌తో వన్డే సిరీస్‌కు ఇంగ్లండ్ జట్టు ప్రకటన

ఈ నెలలో భారత్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం ఇంగ్లండ్ తమ జట్టును ప్రకటించింది. 16 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో ఓ కొత్త ఆటగాడికి తొలిసారిగా అవకాశం కల్పించారు. ససెక్స్ యువ ఆల్‌రౌండర్ జేమ్స్ కోల్స్ ను ఈ సిరీస్ కు ఎంపిక చేశారు. టెస్టుల్లో రాణించిన ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్‌కు కూడా తొలిసారిగా వన్డే జట్టు నుంచి పిలుపు అందింది. మరోవైపు, స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ తిరిగి 50 ఓవర్ల జట్టులోకి రావడం ఇంగ్లండ్‌కు బలాన్నిచ్చింది. 2027 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని ఇంగ్లండ్ జట్టును ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. 21 ఏళ్ల లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్, లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన జేమ్స్ కోల్స్‌ను దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తుండటంతో జట్టులోకి తీసుకున్నారు. అతనితో పాటు లియామ్ డాసన్‌ను కూడా ఎంపిక చేయడం ద్వారా స్పిన్ బౌలింగ్ వనరులను పటిష్టం చేసుకోవాలని ఇంగ్లండ్ భావిస్తోంది. టెస్టుల్లో మంచి ప్రదర్శన కనబర్చినందుకు జోష్ టంగ్‌కు వన్డేల్లో అవకాశం దక్కింది. గాయాల నుంచి కోలుకున్న గస్ అట్కిన్‌సన్, సాకిబ్ మహమూద్ కూడా తిరిగి జట్టులో చేరారు. గాయాల కారణంగా బ్రైడన్ కార్స్, జేమీ ఓవర్టన్ ఈ సిరీస్‌కు దూరమయ్యారు. హ్యారీ బ్రూక్ కెప్టెన్సీలో బరిలోకి దిగుతున్న ఈ జట్టులో జోస్ బట్లర్, జో రూట్, బెన్ డకెట్ వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్లు ఉన్నారు. మరోవైపు, ఈ సిరీస్ కోసం భారత్ పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగుతోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా వంటి కీలక ఆటగాళ్లు ఆడనున్నారు. జులై 14న ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి వన్డే జరగనుండగా, 16న కార్డిఫ్, 19న లార్డ్స్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లు జరుగుతాయి.

## నా అందాలు దాచేసుకున్నా

- నటి కృతి సనన్ సంచలన విషయం వెల్లడి



గ్లామర్ ఇండస్ట్రీలో సక్సెస్ వేవ్‌ను రైడ్ చేయడం ఒక ఎత్తయితే, పర్సనల్ లైఫ్‌ను బ్యాలెన్స్ చేయడం మరో ఎత్తు. ముఖ్యంగా ముప్పై ఏళ్లు దాటుతున్నాయంటే చాలు.. సొసైటీ నుంచి వచ్చే ప్రెజర్, పెళ్లి - పిల్లల డెడ్‌లైన్స్ హీరోయిన్లను కాస్త టెన్షన్ పెడుతుంటాయి. కానీ ఆ రూల్స్ అన్నిటికీ చెక్ పెడుతూ బాలీవుడ్ మోస్ట్ హ్యాపెనింగ్ బ్యూటీ కృతి సనన్ ఒక సంచలన విషయాన్ని తీసుకుంది. తాను కెరీర్ ఫుల్ పీక్స్‌లో ఉన్నప్పుడే 'ఎగ్ ఫ్రీజింగ్' చేయించుకున్నానంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఇటీవల 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' పాడ్‌కాస్ట్‌లో హోస్ట్ కరిష్మాతో మాట్లాడిన కృతి ఈ విషయాన్ని బయటపెట్టింది. కృతిసనన్ తనకు నేషనల్ అవార్డు తెచ్చిపెట్టిన 'మిమి' సినిమా షూటింగ్ టైమ్‌లోనే ఈ డెసిషన్ తీసుకున్నట్లు చెప్పింది. ఈ సినిమాలోని క్యారెక్టర్ కోసం చాలా బరువు పెరగాల్సి వచ్చిందట. దాంతో ఆ టైమ్‌లోనే ఎగ్ ఫ్రీజింగ్ ప్రాసెస్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిపింది. ఈ పక్రియ వల్ల బాడీలో హార్మోనల్ చేంజెస్ వచ్చి శరీరం కాస్త ఉబ్బడం కామన్. ఎలాగూ సినిమా కోసం వెయిట్ గేన్ అవ్వాలి కాబట్టి ఆ రెండు నెలల బ్రేక్‌ను పర్ఫెక్ట్‌గా వాడుకుంటూ సైలెంట్‌గా ఈ మెడికల్ ప్రొసీజర్‌ను ఫినిష్ చేసినట్లు కృతిసనన్ తెలిపింది.

ఆ సమయంలో మూడ్ స్వింగ్స్, ఫిజికల్ అండ్ ఎమోషనల్ చేంజెస్ ఫేస్ చేశానని కృతి చాలా ఓపెన్‌గా ఒప్పుకుంది. ఒక ప్రెగ్నెంట్ ఉమెన్ ఎలాంటి రోలర్ కోస్టర్ రైడ్‌ను ఎక్స్ పీరియన్స్ చేస్తుందో, తాను కూడా దాదాపు అలాంటి ఒడిదుడుకులే చూశానని.. కానీ ఇప్పుడు మాత్రం మైండ్ చాలా పీస్‌ఫుల్‌గా ఉందంటూ హ్యాపీగా చెప్పుకొచ్చింది. నిజానికి ఇండియన్ స్క్రీన్ పై ఈ మోడ్రన్ బాట పట్టిన ఫస్ట్ సెలబ్రిటీ కృతి కాదు. గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా తన థర్టీస్ స్టార్టింగ్‌లోనే ఎగ్స్ ఫ్రీజ్ చేసుకోగా.. ప్రొడ్యూసర్ ఏక్తా కపూర్, మోనా సింగ్, రిచా చద్దా వంటి వారు కూడా ఇదే రూట్ ఎంచుకున్నారు. మరి కృతి సనన్ ఈ విషయాన్ని బయట పెట్టిన తర్వాత ఇంకెంతమంది ఈ బాట పడతారో చూడాలి.

## చిత్రసీమలో ప్రతిభ ఉంటేనే రాణిస్తారు: రవిశంకర్

టాలీవుడ్‌లో నెపోటిజం అంశంపై ఎప్పుడూ ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంటుంది. తాజాగా ప్రముఖ నిర్మాణ సంస్థ 'మైత్రీ మూవీ మేకర్స్' అధినేతల్లో ఒకరైన వై. రవిశంకర్ ఈ విషయంపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇటీవల జరిగిన 'రాజా ది రాజా' చిత్ర టీజర్ లాంచ్ ఈవెంట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్ర హీరో రిత్విక్‌ను ఉద్దేశించి వేదికపై రవిశంకర్ మాట్లాడుతూ.. సినిమా పరిశ్రమలో రాణించాలంటే బ్యాక్‌గ్రౌండ్ కంటే సొంత ప్రతిభే ముఖ్యమని స్పష్టం చేశారు. సినీ పరిశ్రమలోకి ఎవరైనా గోల్డెన్ స్పూన్ లేదా డైమండ్ స్పూన్‌తో పుట్టి రావచ్చు కానీ ఇక్కడ అవేమీ పని చేయవని, మిమ్మల్ని నిలబెట్టేది కేవలం మీలో ఉన్న ప్రతిభ మాత్రమేనని ఆయన నొక్కి చెప్పారు. మన వెనుక ఎవరి అండా లేదని భావించి కష్టపడి ముందుకు సాగినప్పుడే నిజమైన విజయం దక్కుతుందంటూ హీరో రిత్విక్‌ను ప్రోత్సహిస్తూ ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రవిశంకర్ చేసిన ఈ కామెంట్స్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. నరేష్, వైశాఖ ధీమన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి మార్క్ కె రాబిన్ సంగీతం అందిస్తున్నారు.

## సత్లుజ్ మూవీని చూడాలి..చూపించాలి

- ఎక్స్ వేదికగా దర్శకుడు రమ్‌గోపాల్ వర్మ

ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన చిత్రం 'సత్లుజ్'. సెన్సార్ సమస్యల కారణంగా నేరుగా ఓటీటీలో విడుదల చేయగా.. ఆ తర్వాత దాన్ని తొలగించారు. ఈ మూవీని చూసిన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'సత్లుజ్' మూవీ చూశా. ఇది సినిమా కాదు. ఎప్పటికీ నయం కానీ బలమైన గాయం. మన చరిత్రలోని చీకటి అధ్యాయాన్ని గుర్తు చేస్తుంది. దిల్జిత్ దొసాంజే గుండెలు బాదుకునేలా నటించలేదు. మనఃసాక్షికి అనుగుణంగా ఎంతో నిశ్శబ్దంగా చేసుకుంటూ వెళ్లాడు. అర్జున్ రామ్‌పాల్ నటన అదనపు బలాన్ని ఇచ్చింది. నేరాల్లో వ్యవస్థలు భాగమైన తీరును వాస్తవికతతో చూపించారు. ఈ సినిమాను సంచలనం చేయడం కన్నా.. ఒక ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దారు. తెరపై అధికారిక ఫైళ్లు, దహన సంస్కారాల వివరాలు, గుసగుస సంభాషణలు వంటివి ఈ కథలోని తీవ్రతను తెలియజేశాయి. స్వలాభం కన్నా.. సత్యాన్ని వెల్లడించేలా తీర్చిదిద్దడంతో ఇది మరింత బలంగా తెరపై ఆవిష్కృతమైందని రామ్ అన్నారు. ప్రజాస్వామ్యం తన పౌరులనే కబళించి, అందుకు సాక్ష్యాలు లేకుండా ఎలా తుడిచేస్తుందో సినిమాలో తెలియజేయడం సాధారణ విషయం కాదు. ఈ విషయంలో చిత్ర బృందం తనవంతు బాధ్యతను చక్కగా పూర్తి చేసింది. ఇదే నిజమైన కళ. ఇది నిజంగా అత్యంత ధైర్యవంతమైన ఫిల్మ్ మేకింగ్. ఈ సినిమా చాలా మందిని కలవరపెడుతుంది..

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609